

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
గురువారం 4 జనవరి 2018





సిద్దిపేట పట్టణాన్ని కమ్మేసిన మంచు


మంచు గుప్పిట్లో సిద్దిపేట

- జిల్లాలో అధికభాగం కమ్ముకున్న పొగమంచు
- ఉదయం 9 దాటినా కనిపించని వాహనాల రాకపోకలు



మంచు కమ్ముకున్న రాజీవ్ రహదారి

వివరాలు 4లో




విజిలెన్స్ అధికారులు అందించిన నోటీసులను చూపుతున్న నర్సాయపల్లి పిట్టలగూడెం వాసులు (ఫైల్)

వెలుగులు నింపని గ్రామజ్యోతి



- రూ.125కే విద్యుత్ కనెక్షన్‌పై జిల్లా అధికారుల నిర్లక్ష్యం
- కరెంటు కోసం ఎదురుచూస్తున్న 5 వేల కుటుంబాలు
- డీడీలు సమర్పించినా పట్టించుకోని అధికారులు
- విద్యుత్‌చౌర్యం పేరుతో హడలెత్తిస్తున్న వైనం



విద్యుత్ కనెక్షన్ కోసం రూ.125 చెల్లించిన రశీదు

5



చేర్యాల ప్రభుత్వాసుపత్రి

చేర్యాల ప్రభుత్వాసుపత్రిలో ప్రసూతి సేవలు బంద్

- రెండు నెలలుగా ఇదే పరిస్థితి
- ప్రైవేట్‌లో 40, ప్రభుత్వాస్పత్రిలో 6 ప్రసవాలు
- గైనకాలజిస్టు లేకపోవడమే కారణం
- అమలు కాని డీఎంహెచ్‌వో ప్రకటన
- సిద్దిపేట ఆస్పత్రికెళ్తే నిరాకరిస్తున్న వైద్య సిబ్బంది

4 లో



భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి, జేసీ పద్మాకర్

చర్చలు సఫలం..!

- గంటన్నరలో మూడు గ్రామాలతో ఒప్పందం
- భూములిచ్చేందుకు ముందుకొచ్చిన గుండారం,కల్లేపల్లి, వద్దూరి బేగంపేట గ్రామస్థులు

4 లో

ఉద్యోగ పర్వం

పాత పెన్షన్ విధానమే కావాలి

- టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి

మెదక్ అర్బన్, జనవరి 3:



నూతన విధానం పెన్షన్ ఎప్పుడు ప్రారంభించారు..?

2004 సెప్టెంబర్ 1న ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆనాటి నుంచి విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులందరికీ ఈ విధానం వర్తిస్తుంది.

ప్రభుత్వం ఈ విధానం ఎలా అమలు చేస్తోంది.?

ఈ విధానంలో ప్రతీ ఉద్యోగి వేతనం నుంచి నెలనెలా పది శాతం నిధిని కోత విధిస్తుంది. ఈ నిధికి ప్రభుత్వం పది శాతం కలుపుతోంది. ఈ మొత్తాన్ని షేర్ రూపంలో ఇన్వెస్ట్ చేస్తుంది.

సీపీఎస్‌తో జరిగే నష్టమేంటి..?

స్టాక్ మార్కెట్ లావాదేవీలపై ఆధారపడి ఉంటుంది. దీంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతోంది.

ఈ విధానానికి పాత పెన్షన్ విధానానికి మార్పులేమిటి?

సీపీఎస్ విధానంతో పదవీ విరమణ అనంతరం వచ్చే గ్రాట్యుటీ లేదు. మృతి చెందితే కూడా ఏమీ లేదు. పాత పెన్షన్ విధానంలో అయితే పదవీ విరమణ పొందిన ఉద్యోగికి చివరి నెల వేతనం ఎంత వస్తుందో.. అందులో సగం డబ్బు ఉద్యోగికి పెన్షన్ రూపంలో అందుతుంది. గ్రాట్యుటీ సుమారు రూ. 20 లక్షల వరకు వస్తుంది.

భక్తి

కోర్కెలు తీర్చే షిరిడీసాయిబాబా

మెదక్ అర్బన్, జనవరి 3: జంబికుంటలో వెలసిన షిరిడిసాయిబాబా భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందాడు. చాలా ఏళ్లుగా కోరికలు తీరుస్తూ భక్తుల పూజలు అందుకుంటున్నాడు. బాబాను కొలిస్తే సకల లాభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే బాబా దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. 1989 సంవత్సరంలో దాతల సహకారంతో బాబా ఆలయాన్ని నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతోంది. ఏటా గురుపౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహిస్తారు. ప్రతీ గురువారం అన్నదాన కార్యక్రమం చేపడుతారు. దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాకుండా విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయి.



జంబికుంటలో వెలసిన షిరిడీ సాయిబాబా

నైపుణ్యానికి చోటేదీ..!

- ఆర్ట్, క్రాఫ్ట్ అభ్యర్థులకు డీఎస్సీలో మొండిచేయి
- 20 ఏళ్లుగా నియామకాలు లేవు
- పోస్టుల కోసం ఎదురుచూపు జిల్లాలో 230 మంది అభ్యర్థులు

మెదక్ అర్బన్, జనవరి 3: ఆర్ట్, క్రాఫ్ట్ అభ్యర్థులకు డీఎస్సీలో మొండిచేయి ఎదురైంది. నోటిఫికేషన్లు రాక చేసిన కోర్సులకు సంబంధించి బయట ఏమి చేయలేక వయస్సు మీద పడుతున్నా వందలాది సంఖ్యలో పోస్టుల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు విద్యార్థులకు చదువుతో పాటు కళలు, అన్ని రంగాల్లో నైపుణ్యాలు ఉండాలన్న ఉద్దేశంతో వంద మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, పీఈటీ టీచర్లను నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుంచి పూర్తి స్థాయిలో అమలు లేకున్నా తూతూ మంత్రంగా సర్వ శిక్షా అభియాన్ కింద పార్ట్ టైం వర్కర్లుగా హైస్కూళ్లల్లో ఆర్ట్, క్రాఫ్ట్ పీఈటీలు విధులు నిర్వర్తిస్తున్నారు. పథకం తీరు ఎలా ఉన్నా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులు ప్రవేశపెడుతామని హామీ ఇచ్చారు. రెగ్యులర్ పోస్టుల నియామకం చేపడుతున్నట్లు ప్రకటన చేయడంతో పదో తరగతి, ఇంటర్ చేసిన యువతీ, యువకులు ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లోయర్, హయ్యర్, టీటీసీ, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేశారు. ఇటీవల టీపీపీఎస్ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసి కోర్టు తీర్పుతో రద్దు చేసిన డీఎస్సీలో కూడా ఈ పోస్టుల జోలికి రాలేదు. గురుకుల పాఠశాలలో కొద్దిపాటి పోస్టులు వేశారు. ప్రస్తుతం నోటిఫికేషన్ రద్దయినా, తిరిగి వచ్చే నోటిఫికేషన్‌లోనైనా తమకు అవకాశం కల్పించాలని ఆర్ట్, క్రాఫ్ట్ అభ్యర్థులు కోరుతున్నారు.

20 ఏళ్లుగా నియామకాలు లేవు

ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులకు సంబంధించి సుమారు 20 ఏళ్లుగా ప్రభుత్వాలు నియామకాలు చేపట్టలేదు. అప్పట్లో టీటీసీ, ఇతర కోర్సులు చేసిన వారి వయస్సు దాటిపోగా ఈ మధ్యకాలంలో కోర్సులు చేసిన వారు కూడా వయస్సు పైబడుతుందని ఆవేదన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 230 మంది ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అభ్యర్థులు ఉన్నారు. సీఎం ప్రకటనతో ఆశగా కోర్సులు పూర్తి చేస్తే ప్రయోజనం లేకుండా పోయిందని నిరుద్యోగులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం ఎస్ఎస్ఏ కింద ప్రభుత్వ పాఠశాలల్లో పార్ట్ టైం వర్కర్ల పేరుతో పనిచేస్తున్న కొంతమందికి కూడా చాలీచాలనీ వేతనం ఇప్పించి పార్ట్ టైం పేరుతో పూర్తి సమయం చేయించుకుంటున్నారని, వృత్తికి విలువ లేకుండా పోతోందని వారు ఆవేదన చెందుతున్నారు.

ప్రతీ ఏడాది పెరుగుతున్న పోటీ

గతంలో వృత్తి విద్య కోర్సులకు పోటీ తక్కువగా ఉండేది. గత నాలుగేళ్లుగా వందల మంది అభ్యర్థులు లోయర్, హయ్యర్, టీటీసీ, డిప్లొమా, ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసుకున్న వారు ఉన్నారు. ప్రతీ ఏటా అభ్యర్థులు పెరగడంతో పాటు గతంలో నుంచి ఉన్న వారి సంఖ్య అధికంగా ఉంది.

వృత్తివిద్య కోర్సులను పాఠశాలల్లో పూర్తి స్థాయిలో అమలు చేసి పోస్టులు కల్పించాలని ప్రస్తుతం ప్రభుత్వ పరిధిలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు కోరుతున్నారు.



డ్రాయింగ్‌పై శిక్షణ పొందుతున్న విద్యార్థులు

పోస్టుల కోసం ఎదురుచూస్తున్నాం



విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యం ఉండాలనే ఉద్దేశంతో వంద మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లను నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తివిద్య కోర్సులు ప్రవేశపెడుతామని సీఎం హామీ ఇచ్చారు. నోటిఫికేషన్‌లో మొండి చేయి చూపడంతో మా పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఆశతో పోస్టుల కోసం ఎదురుచూస్తున్నా.

– బాలక్రిష్ణ, డ్రాయింగ్ టీచర్

డీఎస్సీలో అవకాశం కల్పించాలి



కళారంగంలో ప్రావీణ్యత ఉండడంతో ఆర్ట్‌లో లోయర్, హయ్యర్, టీటీసీ పూర్తి చేశా. చాలా ఏళ్లుగా నోటిఫికేషన్ పడలేదు. సర్వ శిక్షా అభియాన్‌లో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు వేయడంతో ఆర్ట్ టీచర్‌గా పనిచేస్తున్నా. రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఎదురు చూసాం. ఇప్పుడైనా డీఎస్సీలో మాకు అవకాశం కల్పించాలి.

– రామాంజనేయచారి, ఆర్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

బతుకులు భారం

- సాంకేతికతతో పోటీ పడలేక ఇబ్బందులు
- దుర్భర జీవనం గడుపుతున్న నాయీబ్రాహ్మణులు

మెదక్ అర్బన్, జనవరి 3: కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న నాయీబ్రాహ్మణుల బతుకులు దుర్భరంగా మారాయి. గ్రామ, పట్టణాల్లో ఆదాయం లేక.. సాంకేతికతతో పోటీ పడలేక ఆర్థికంగా ఎదగలేకపోతున్నారు. కులవృత్తిని వదులుకోలేక.. ఇతర ఉపాధి దొరకక ప్రస్తుతం వీరి పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కల తయారైంది. జిల్లాలోని 20 మండలాల్లో 1500లకు పైగా నాయీబ్రాహ్మణుల దుకాణాలు ఉన్నాయి. అందులో అత్యధికంగా మెదక్‌లో ఉన్నాయి. క్షౌరశాలలను అదే సామాజిక వర్గానికి చెందిన వారు నిర్వహిస్తుండడంతో పల్లెటూళ్లలో గతంలో బతుకులు సాఫీగా సాగేవి. గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లను పంచుకొని ఏడాది పొడవునా వారి కుటుంబీకులకు క్షౌర వృత్తిని కొనసాగించేవారు. వీరిలో కొందరు నాయీబ్రాహ్మణుల భార్యలు పురుడు పోసేవారు. అందుకుగానూ ఆయా కుటుంబీకులు వ్యవసాయ పంట చేతికందగానే ఒకే సారి ధాన్యాన్ని ఇచ్చేవారు. నేడు ఆ పరిస్థితి లేదు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దుకాణాలు వెలిసాయి. క్షౌరం చేసే పరికరాలన్నీ ఆధునీకతను అందిపుచ్చుకున్నాయి. ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉన్న వీరు సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో వెనుకబడడంతో ఉన్న పరికరాలతోనే సర్దుకుపోతున్నారు. ఈ క్రమంలో వీరికి వచ్చే ఆదాయం కూడా అతి తక్కువగా ఉంటుంది.

దెబ్బతీసిన హెచ్ఐవీ

హెచ్ఐవీ నాయీ బ్రాహ్మణ వృత్తిని బాగా దెబ్బతీసింది. హెచ్ఐవీ భయంతో సెలూన్ షాపుల్లో షేవింగ్ చేసుకునే వారి సంఖ్య క్రమేపీ తగ్గటంతో రాబడి తగ్గిపోయింది. అంతే కాక క్రాపింగ్‌లో వచ్చిన మార్పుల వల్ల తమ పరిస్థితి మరింత దారుణంగా తయారైందని నాయీ బ్రాహ్మణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



పదో తరగతి వరకు చదివి ఉద్యోగం రాక ఈ వృత్తిని ఎంచుకున్న, దీనిపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. ఆధునిక పరికరాలను రాయితీ ధరలకు అందించాలి.

–అడివయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు



క్షౌర వృత్తి చేస్తున్న నాయీ బ్రాహ్మణుడు

ఉచితంగా స్థలం ఇవ్వాలి



వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మాకు ఆదాయం అంతంతే. అందులో నుంచినెలకు రూ. 3 వేలు అద్దె చెల్లిస్తున్నాను. ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో దుకాణాలు నెలకొల్పేందుకు ఉచితంగా స్థలాన్ని కేటాయించాలి.

– లక్ష్మణ్, క్షౌర వృత్తిదారుడు

ఇవీ డిమాండ్లు

- ఫ్యాషన్ క్రాపింగ్‌పై శిక్షణ ఇవ్వాలి.
- ఆధునిక పరికరాలను రాయితీ ధరలకు ఇచ్చి సర్కారు ప్రోత్సహించాలి.
- సెలూన్లను ఏర్పాటు చేసుకునేలా పావలా వడ్డీ రుణాలు ఇవ్వాలి.
- పుణ్యక్షేత్రాల్లో క్షౌరం చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
- అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూంలు మంజూరు చేయాలి.
- లైసెన్స్ ఫీజు, యూజర్ చార్జీలు రద్దు చేయాలి.

జడ్పీ చైర్‌పర్సన్ గెస్ట్‌హౌస్‌లో మందు పార్టీ

» 10మంది ఉద్యోగులకు చార్జి మెమోలు



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి): సంగారెడ్డిలోని ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం సిబ్బంది మందు పార్టీ చేసుకోవడం చర్చనీయాంశమైంది. అనుమతి లేకుండా గెస్ట్‌హౌస్‌ను తెరిచిన సిబ్బంది మందు పార్టీ చేసుకోవడంపై చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మందు పార్టీలో పాల్గొన్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె సీఈవోకు సూచించారు. విచారణ జరిపిన సీఈవో రవి పది మంది ఉద్యోగులకు చార్జి మెమో ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ ఎక్కువగా నర్సాపూర్‌లోని తన సొంత ఇంట్లో ఉంటారు. అధికారిక కార్యకలాపాల నిమిత్తం సంగారెడ్డికి వచ్చినప్పుడే ఈ గెస్ట్‌హౌస్‌లో ఉంటారు. ఆమె లేని సమయాల్లో గెస్ట్‌హౌస్‌కు తాళం వేసి ఉంటుంది. అయితే జడ్పీలో పని చేసే జూనియర్ అసిస్టెంట్ ఒకరి జన్మదినం సందర్భంగా మంగళవారం రాత్రి చైర్‌పర్సన్ గెస్ట్‌హౌస్‌లో సిబ్బంది మందు పార్టీ చేసుకున్నారు. ఈ విషయం బుధవారం వెలుగులోకి రావడం అధికార, ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపింది. దీంతో చైర్‌పర్సన్ ఫిర్యాదుమేరకు సీఈవో రవి మందు పార్టీలో పాల్గొన్న ఉద్యోగులను విడివిడిగా విచారించారు. అనంతరం పది మంది ఉద్యోగులకు చార్జి మెమోలు ఇచ్చారు. వారిలో సూపరింటెండెంట్లు రంగాచార్యులు, మనోజ్‌కుమార్, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, జిల్లా శిక్షణా మేనేజర్, కార్యాలయ సబార్డినేటర్లు ఉన్నారు.

'సీజీఆర్‌ఎఫ్‌తో సమస్యల పరిష్కారం'

హుస్నాబాద్: విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారం కానట్లయితే విద్యుత్ ఫోరంను ఆశ్రయించాలని సీజీఆర్‌ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెసల్ ఫోరం) చైర్మన్ యాదయ్య సూచించారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు ఫిర్యాదు చేసిన 20రోజుల్లో సంబంధిత అధికారి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని, 45రోజుల్లో పరిష్కరించే విధంగా ఫోరం చర్యలు తీసుకుంటుందన్నారు. ఫిర్యాదు చేయుటకు ఎలాంటి రుసుం చెల్లించవల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కన్స్యూమర్ ఎఫైర్స్ సభ్యుడు అనిల్‌రెడ్డి విద్యుత్ ఉద్యోగులకు సూచించారు. కాగా, హుస్నాబాద్ పట్టణంలో ఇళ్లపై నుంచి లైన్ల తొలగింపుకు నిధులు మంజూరైనా, పనులు చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని నగరపంచాయతీ చైర్మన్ చంద్రయ్య ఫోరం దృష్టికి తీసుకవచ్చారు.

16 గ్రామాలు..ఇద్దరే కార్యదర్శులు

» కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బెజ్జంకి, జనవరి 3: గ్రామ స్వరాజ్యమే ధ్యేయమని, పల్లెలే పట్టుకొమ్మలని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు అందుకు కావాల్సిన సౌకర్యాలను, అవసరమైన సిబ్బందిని నియమించడం లేదు. అదనపు పనిభారంతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని భారంతో సతమతమవుతున్నారు. బెజ్జంకి మండలంలో మొత్తం 17గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో ఒక గ్రామ పంచాయతీ ఇల్లంతకుంట మండలం నుంచి నూతనంగా బెజ్జంకి మండలంలో చేరింది. మండలంలోని మిగితా 16గ్రామ పంచాయతీల్లో కేవలం ఇద్దరు కార్యదర్శులే విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల కొరతతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. అందుబాటులో కార్యదర్శులు లేకపోవడంతో పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, ఈ గ్రామ పంచాయతీలకు అదనంగా మరో 14అనుబంధ గ్రామాలున్నాయి. ఉన్న ఆ ఇద్దరు కార్యదర్శులు అన్ని గ్రామాల్లోకి వెళ్లి విధులు నిర్వర్తించడం కష్టంగా మారింది. గ్రామాల్లో పారిశుధ్య సమస్య, తాగు నీటి సమస్య, వీధి దీపాలు, జనన ధ్రువీకరణ పత్రాలు, విద్యార్థుల విద్యకు సంబంధించిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర వంటి పనులను అందుబాటులో కార్యదర్శులు ఉండి, పంచాయతీ పనుల బిల్లుల ఆమోదాలకు సంతకాలు చేసి ప్రజా అవసరాలను తీర్చాల్సి ఉంటుంది. కానీ, అందుబాటులో కార్యదర్శులు లేకపోవడంతో పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. దీనికి తోడు ప్రజల నుంచి వివిధ రూపాలలో వచ్చే పన్నులు సరైన సమయంలో గ్రామ పంచాయతీలకు రాక పంచాయతీలు ఆదాయాన్ని కోల్పోతున్నాయి. ప్రభుత్వం స్పందించి సరిపడా కార్యదర్శులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



కార్యదర్శి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం



కార్యదర్శి అందుబాటులో ఉండకపోవడంతో గ్రామంలోని ఇళ్లకు పర్మిషన్లు, గ్రామాభివృద్ధిలో భాగంగా మిగతా పనులు పెండింగ్ పడుతున్నాయి. కార్యదర్శి గ్రామంలో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, గుగ్గిళ్ల

దేవేందర్‌రెడ్డిని తప్పించే ప్రయత్నం చేస్తున్న పోలీసులు

» దళిత సంఘాల ఆరోపణ

» అరెస్టు చేయాలని భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

సిద్దిపేట కల్చరల్, జనవరి 3: కులం పేరుతో దూషించి దాడి చేసిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిద్దిపేటలో కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్ బీఎస్పీ, మాల మహానాడు, డీపీపీకే, జిల్లా దళిత సంఘం నాయకులు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దళితులపై దాడి జరిగి బుధవారం నాటికి 5రోజులు గడుస్తున్నా పోలీసులు చిట్టి దేవేందర్‌రెడ్డిని, అతని అనుచరులను అరెస్ట్ చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. చిట్టి దేవేందర్ రెడ్డి ని కేసునుంచి తప్పించే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారని ఆరోపించారు. దళితుల సంక్షేమం కోసం పని చేస్తుందంటున్న ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. చిట్టి దేవేందర్ రెడ్డిని అరెస్ట్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బాబు, కరికె శ్రీనివాస్, గ్యాదరి జగన్, యాదగిరి, ఖమ్మంపల్లి యాదగిరి, జంగిటి శ్రీనివాస్, ఎల్లేశ్, దేవయ్య, రమణ, శ్రీనివాస్, సంపత్ పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేస్తే సహించం

సిద్దిపేట అర్బన్, జనవరి 3: దళితులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మన్నె కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దళిత మాజీ సర్పంచ్ బబ్రె శ్రీనివాస్, సంపత్‌లపై డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, అతని అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయనవెంట జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, పట్టణ కార్యదర్శి జోగారి రాజు, వర్మ, ప్రవీణ్, రమేష్ ఉన్నారు.

స్వగ్రామానికి చేరిన మల్లయ్య మృతదేహం



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు



మల్లయ్య (ఫైల్)

బెజ్జంకి, జనవరి 3: మండలంలోని శీలాపూర్ గ్రామానికి చెందిన కోసినే మల్లయ్య(50) డిసెంబరు 27న దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. కూతుళ్ల పెళ్లిళ్లకు చేసిన అప్పులు తీర్చడానికి దుబాయ్‌లో ఆల్‌కుటీల్ అనే కంపెనీలో మేస్త్రీగా చేరాడు. ఈ క్రమంలో డిసెంబరు 27న గుండెపోటు రావడంతో అక్కడే మృతి చెందాడు. బుధవారం స్వగ్రామానికి మృతదేహం రావడంతో కుటుంబ సభ్యుల రోదన మిన్నంటింది. మల్లయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతునికుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

వర్గల్, జనవరి 3: వర్గల్ మండలం శాకారం గ్రామానికి చెందిన రెడ్డబోయిన పోచయ్య అలియాస్ నర్సింలు డిసెంబరు 30న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. నర్సింలుకు భార్యలు అనిత, కనకలక్ష్మీ, ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

వర్గల్, జనవరి 3: అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన సంఘటన బుధవారం వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఎర్రవల్లి మంగమ్మ మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లింది. ఈ క్రమంలో ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించి మంటలు చెలరేగాయి. స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. అగ్ని ప్రమాదంతో ఇంట్లో ఉన్న వస్తువులు, సరకులు కాలీబూడిదయ్యాయి. ఇంటికి ఆనుకొని ఉన్న మరో ఇంటికి కూడా మంటలు వ్యాపించడంతో కొంత దగ్ధమైంది. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

బస్సులు ఢీకొని గాయాలు

సిద్దిపేట క్రైం, జనవరి 3: సిద్దిపేట పట్టణ శివారులో మందపల్లి స్టేజీ వద్ద రాజీవ్ రహదారిపై బుధవారం కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ లగ్జరీ బస్సును వెనుక నుంచి మరో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా

సిద్దిపేట క్రైం, జనవరి 3: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టూటౌన్ పరిధిలో సీఐ అంజనేయులు ఆధ్వర్యంలో డిసెంబరు 31న డ్రంకెన్ డ్రైవ్‌లో 18మందిని పట్టుకున్నారు. బుధవారం వారిని కోర్టులో హాజరుపరచగా జూనియర్ సివిల్ జడ్జి విచారణ జరిపి రూ.19,400 జరిమానా విధించారు.

ముట్రాజ్‌పల్లిలో స్ట్రిప్ డెవలప్‌మెంట్

- అత్యాధునిక పద్ధతిలో 'డబుల్' ఇళ్ల నిర్మాణం
- వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను పూర్తి చేసేందుకు కృషి
- సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామారెడ్డి



ముట్రాజ్‌పల్లి శివారులో స్థలాలను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ

గజ్వేల్, జనవరి 3: మల్లన్నసాగర్, కొండపోచమ్మ జలాశయ ముంపు నిర్వాసితుల కాలనీలను అత్యాధునిక పద్ధతిలో నిర్మించనున్నట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ పారుపాటి వెంకట్రామారెడ్డి తెలిపారు. గజ్వేల్ మండలం ముట్రాజ్‌పల్లి రెవెన్యూ గ్రామపరిధిలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు కలెక్టర్ స్థలాలను, మ్యాపులను పరిశీలించి మాట్లడారు. రాజీవ్‌రహదారి నుంచి తూప్రాన్ రోడ్డు వరకు స్ట్రిప్ డెవలప్మెంట్(క్రమ పద్ధతిలో) కాలనీల అభివృద్ధి జరుగబోతున్నదని తెలిపారు. ముట్రాజ్ పల్లిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయన్నారు. గజ్వేల్ ప్రజల అవసరాల దృష్ట్యా అత్యాధునిక పద్ధతిలో సువిశాలమైన రోడ్లతో కాలనీలు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ పద్మాకర్, గజ్వేల్ ఆర్డీవో విజయేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ వేణు, తహసీల్దార్ నిర్మల, ఆర్కిటెక్ట్ ప్రతినిధి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1 నాటికి వంద పడకల ఆసుపత్రి


ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని ఫిబ్రవరి 1నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను, వంద పడకల ఆసుపత్రి పనులను బుధవారం ఆయన జేసీ పద్మాకర్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఫిబ్రవరి 1నాటికి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అన్ని ఏర్పాట్లు చేసి, అద్భుతమైన చెట్లను, క్లాక్ టవర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

తుమ్కిబొల్లారంలో

ములుగు, జనవరి 3: మండలంలోని తున్కిబొల్లారం శివారులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు జరుగుతున్న స్థలాలను బుధవారం కలెక్టర్ వెంకట్రామారెడ్డి పరిశీలించారు. కొండపోచమ్మ జలాశయం ముంపు గ్రామాలైన బైలాంపూర్, మామిడ్యాల, తానేదార్‌పల్లి ప్రజలకు ప్రత్యామ్నాయంగా తున్కిబొల్లారం శివారులో అత్యాధునికంగా నిర్మించనున్న ఇళ్ల సైట్, లేఅవుట్ల పురోగతిని పరిశీలించారు. కలెక్టర్ వెంట జేసీ పద్మాకర్, ఆర్డీవో ఉన్నారు.

సిద్దిపేటపై మంచు దుప్పటి









సిద్దిపేట, జనవరి 3: జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్ రెవెన్యూ డివిజన్లను బుధవారం పొగమంచు కప్పేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రత 12 డిగ్రీలకు పడిపోయింది. ఉదయం 10 గంటల తరువాత ఎండ కాయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పొగమంచు ఫలితంగా వాహనదారులు లైట్లు వేసుకొని జాగ్రత్తగా వెళ్లక తప్పలేదు. రాజీవ్ రహదారి మధ్యలో డివైడర్ ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాల సమస్య లేకున్నా ముందువెళ్తున్న వాహనాల దూరం తెలియక డ్రైవర్లు ఇబ్బందిపడ్డారు. వాహనాల అద్దాలపై వైపర్లు వేసుకొని వెళ్లారు. పొలాలకెళ్లేవారు, అడ్డా కూలీలు చలికి సతమతమయ్యారు. హోటళ్లలో టీ, కాఫీలకు గిరాకీ పెరిగింది. ఉదయం 10 గంటల తర్వాత ఎండ రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

చేర్యాల ఆస్పత్రిలో అందని ప్రసూతి సేవలు

- రెండు నెలలుగా ఇదే పరిస్థితి
- ప్రైవేటు ఆస్పత్రుల్లో 40, ప్రభుత్వాస్పత్రిలో 6 ప్రసవాలు
- గైనకాలజిస్టు లేకపోవడమే కారణం
- అమలుకాని డీఎంహెచ్‌వో ప్రకటన
- సిద్దిపేట ఆస్పత్రికెళితే నిరాకరిస్తున్న వైద్య సిబ్బంది

చేర్యాల టౌన్, జనవరి 3: ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యసేవలను మెరుగుపర్చి, ప్రసవాల సంఖ్య పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా చేర్యాల పీహెచ్‌సీలో మాత్రం రెండు నెలలుగా ప్రసూతి సేవలు అందడంలేదు. వైద్యరంగంలో ఎన్నో మార్పులు తేవడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి చేయించుకున్నవారికి సీఎం కేసీఆర్ కిట్‌ను కూడా ప్రభుత్వం అందిస్తోంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ప్రసూతి సేవలు అందిస్తూ చిన్నారులతో ప్రభుత్వాస్పత్రులు కళకళలాడుతుండగా చేర్యాల పీహెచ్‌సీ మాత్రం వెలవెలబోతోంది. ఇక్కడ గైనకాలజిస్ట్ లేకపోవడంతో గర్భిణులు ఇబ్బందులుపడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి వెళితే.. 'మీ వద్ద ఆపరేషన్లు చేస్తుండగా ఇక్కడికి ఎందుకు వస్తున్నారని' అక్కడి వైద్య సిబ్బంది నిరాకరిస్తుండటంతో సామాన్యులు, పేదలు విధి లేక ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వేల రూపాయల ఫీజులు చెల్లిస్తూ ఉసూరుమంటున్నారు. దీంతో వారిపై మోయలేని ఆర్థిక భారం పడుతోంది. మంత్రి హరీశ్‌రావు చొరవతో కొన్ని నెలల క్రితం ఇక్కడ సిద్దిపేట ఏరియా ఆస్పత్రి వైద్యులతో వారంలో ఒకరోజు ప్రసూతి ఆపరేషన్ల చేయించడంతో ఆశించిన ఫలితం కనిపించింది. అనంతరం నంగునూరుకు చెందిన గైనకాలజిస్టుతో ఆపరేషన్లు చేయించినా, రెండు నెలలుగా ఆ సేవలు నిలిచిపోయాయి. దీంతో పీహెచ్‌సీలో నవంబరు నెలలో 2, డిసెంబరులో 4 సాధారణ ప్రసవాలు జరుగగా, మండల కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్తుల్లో 40కి పైగా ప్రసూతులు జరిగాయి. చేర్యాల పట్టణం, మండల ప్రజలతో పాటు కొమురవెల్లి, మద్దూరు మండలాల నుంచి చాలా మంది గర్భిణులు ప్రతి వారం ఆస్పత్రికి వైద్యపరీక్షలు, వ్యాక్సినేషన్ చేయించుకుంటున్నా ప్రసూతి సేవలు అందకపోవడంతో వేదనకు గురవుతున్నారు. సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికెళ్లినా నిరాకరిస్తుండటంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వపరంగా లభించే రాయితీలు కూడా పొందలేని పరిస్థితి తలెత్తింది. మంత్రి హరీశ్‌రావు ఇటీవల చేర్యాల మండల కేంద్రంలో జరిగిన సభలో ప్రభుత్వాస్పత్రి పరిస్థితిపై స్పందించడంతో ఆ మరుసటి రోజు డీఎం అండ్ హెచ్‌వో అమర్ సింగ్ నాయక్ పర్యటించి నంగునూరు ఆస్పత్రి వైద్యురాలిచే చేర్యాల ఆస్పత్రిలో ప్రసూతి సేవలు అందిస్తామని ప్రకటించారు. కానీ ఆచరణలో జాప్యం జరుగుతుంది. ఫలితంగా సీఎం కేసీఆర్ ఆశయం నీరుగారడంతోపాటు పేదలకు ప్రసూతి ప్రాణం మీదకు వస్తోంది. ఈ విషయమై వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ప్రత్యేక చొరవ చూపి ప్రసూతి ఆపరేషన్ల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేటు ఆస్పత్రిలో చేరా

– పిల్లి మీన



చేర్యాల ఆస్పత్రిలో వైద్యురాలు లేక ఆపరేషన్ చేయకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రిని ఆశ్రయించాం. అక్కడ రూ.30వేల బిల్లయ్యింది. చేర్యాలలో ఆస్పత్రి ఉన్నా ఆపదలో ఆదుకోలేకపోయింది.

నీలోఫర్‌కు వెళ్లాల్సివచ్చింది

– కోటోజు లావణ్య



చేర్యాలలో ప్రసూతి సేవలు లేవనడంతో సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికెళితే ఇక్కడ చాలా కేసులున్నాయి, రెండు రోజుల తరువాత రమ్మన్నారు. చివరకు నీలోఫర్‌కు పోయాం. చేర్యాల ఆస్పత్రి తీరు బాగోలేదు

రైతుల త్యాగాలకు వెలకట్టలేం

- జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి
- గంటన్నరలో మూడు గ్రామాలతో చర్చలు సఫలం
- భూములిచ్చేందుకు ముందుకొచ్చిన ప్రజలు





మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి, హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, భూనిర్వాసితులు

సిద్దిపేట, జనవరి 3: జిల్లాలో ప్రాజెక్టులు, కాల్వల భూ సేకరణ కోసం రైతులు చేసే త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి అన్నారు. సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్‌తో కలిసి బెజ్జంకి మండలంలోని గుండారం, కల్లేపల్లి, వడ్లూరి బేగంపేట గ్రామాలవారితో కాల్వలకు భూసేకరణపై ఆయన చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంతగిరి రిజర్వాయరు నిర్మాణంలో భాగంగా 10వ ప్యాకేజీ కెనాల్, డీ7 డిస్ట్రిబ్యూటరీలో భాగంగా బెజ్జంకి మండలం గుండారం గ్రామం మీదుగా 46 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉన్నదని, ఈ కాల్వల భూ సేకరణతో 4 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నదని కలెక్టర్ వివరించారు. ఈ విషయమై గుండారం గ్రామానికి చెందిన 40 మంది, కల్లేపల్లి, వడ్లూరి బేగంపేట గ్రామాల్లో భూ యజమానుల అంగీకారంతో భూముల సేకరణకు కలెక్టర్ ఒప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కాబట్టి జిల్లాలో రైతు శ్రేయస్సు కోసం సాగునీటి రిజర్వాయర్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. విధివిధానాలకు అనుగుణంగా, చట్టాలకు లోబడి భూ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. పరిమితి లోపు భూ నిర్వాసితులకు న్యాయం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని జలాశయాలు ఉన్నచోట ప్రజలు, రైతులు కూడా సహకరిస్తున్నారన్నారు. జిల్లాలోని 270 గ్రామాల్లో జలాశయాల కోసం భూ సేకరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 40వేల ఎకరాల భూ సేకరణ జరిగిందని, ఇంకా 10,530 వేల ఎకరాలను సేకరించాల్సి ఉన్నదన్నారు. జిల్లాలోని పరిస్థితులను గమనించి సహకరించాలని, భూ నిర్వాసితులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. నేనూ రైతు బిడ్డను.. మిమ్మల్ని ఒప్పించి.. మెప్పించి.. మీ ఇష్టపూర్వకంగా భూసేకరణ చేయాల్సిన బాధ్యత ఉన్నదని వెంకట్రామారెడ్డి అన్నారు. ప్రజా ప్రయోజనార్థం జిల్లాలో నిర్మిస్తున్న జలాశయాల కోసం మీరు సహకరిస్తే.. మీ గ్రామాలకు లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. మీ గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలిపారు. వారం రోజుల్లోపు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ చర్చల్లో బెజ్జంకి తహసీల్దార్ శ్రీనివాస్, గుండారం, కల్లేపల్లి, వడ్లూరిబేగంపేట గ్రామస్థులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఉన్నారు.

వెలుగులు నింపని గ్రామజ్యోతి

- రూ.125కే విద్యుత్ కనెక్షన్‌పై జిల్లా అధికారుల నిర్లక్ష్యం
- కరెంటు కోసం ఎదురుచూస్తున్న 5 వేల కుటుంబాలు
- డీడీలు సమర్పించినా పట్టించుకోని అధికారులు
- విద్యుత్‌చౌర్యం పేరుతో హడలెత్తిస్తున్న వైనం

మద్దూరు జనవరి3: అంధకారంలో మగ్గుతున్న నిరుపేదల గృహాలకు విద్యుత్ వెలుగులు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతియోజన పథకానికి (డీడీయుజిజెవై) శ్రీకారం చుట్టింది. దేశంలో ఏ ఒక్కనిరుపేద కుటుంబం కూడా విద్యుత్ సౌకర్యం లేకుండా ఉండొద్దని, కిరోసిన్ దీపం, లాంతర్ వెలుతురుతో వెలువడే పొగతో మహిళలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రూ.125కే విద్యుత్ కనెక్షన్ అందించేందుకు ప్రధానమంత్రి సంకల్పించారు. విద్యుత్ సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో (దరఖాస్తు చేసుకున్న) డీడీలు చెల్లించిన పేదల గృహాలకు సుమారు రూ.2500 విలువ చేసే రెండు ఎల్ఈడీ బల్బులు, ఒక ఫ్యాన్, ఒక ప్లగ్ వంటివి ఉండేలా విద్యుత్ కనెక్షన్ అందించాలనే ఆదేశాలున్నాయి. ఒకవేళ అందుబాటులో విద్యుత్‌సౌకర్యం లేకపోతే నివాసగృహాలకు ఎంత దూరంలో విద్యుత్ సౌకర్యం ఉందో చూసి అవసరమయ్యే విద్యుత్ పోల్స్, వైర్లు, మినీ ట్రాన్స్‌ఫార్మర్ వంటివాటిని ఉచితంగా విద్యుత్‌శాఖ సమకూర్చి కరెంటు సౌకర్యం కల్పించాల్సి ఉంది. అసలే విద్యుత్ సౌకర్యం అందించేలేని పరిస్థితుల్లో విద్యుత్ లైన్ల బదులు సౌర విద్యుత్‌ను అందించాల్సి ఉంది. 200 నుంచి 300 మెగావాట్ల విద్యుత్‌ను కెపాసిటీ గల బ్యాటరీతో పాటు ఐదు ఎల్ఈడీ బల్బులు, ఒక ఫ్యాన్, ఒక డీసీ ప్లగ్ ఉండేలా కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. భవిష్యత్‌లో సౌర విద్యుత్‌లో ఏ ఇబ్బందులు వచ్చినా ఐదేళ్ల వరకు నిర్వాహణ బాధ్యత వారిపైనే ఉంటుంది. అయితే విద్యుత్ సౌకర్యం లేని పేదల కుటుంబాలను జీపీఆర్ఎస్ ద్వారా గుర్తించి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో విద్యుత్‌శాఖ నిర్లక్షం వహిస్తుందనే ఆరోపణలున్నాయి. ఫలితంగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన డీడీయుజీజెవై పథకం ప్రయోజనాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి, తెలుపు రేషన్‌కార్డులున్న పేదకుటుంబాల దరిచేరడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సిద్దిపేట జిల్లాలో 23 మండలాలున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో విద్యుత్ కనెక్షన్ల కోసం 4,986 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా, ఒక్క హుస్నాబాద్ డివిజన్‌లో 1,680 కుటుంబాలు డీడీలు చెల్లించి దరఖాస్తు చేసుకున్నట్లు విద్యుత్‌శాఖాధికారులు చెబుతున్నారు. ఒక్క మద్దూరు మండలంలోనే కొండాపూర్, కూటిగల్, ధర్మారం పిట్టలకాలనీ, లక్కపల్లి, నర్సాయపల్లి పిట్టలగూడెం, మద్దూరు, రేబర్తి, వల్లంపట్ల గ్రామాల నుంచి రూ.125 డీడీలు చెల్లించి సుమారు 190 మంది విద్యుత్ కనెక్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న మరసటి రోజే కనెక్షన్ ఇవ్వాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యుత్ కనెక్షన్లు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో పాటు విద్యుత్ చౌర్యంపై స్పెషల్ డ్రైవ్‌లు చేపడుతూ అక్రమవిద్యుత్ కేసులు నమోదు చేస్తూ పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనదయాళ్ పథకంపై పేదలకు అవగాహన కల్పించి విద్యుత్ సౌకర్యం దరిచేర్చడంలో చూపని శ్రద్ధ అక్రమ కేసులు నమోదు చేయడంలో మాత్రం అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పూర్వపు వరంగల్ జిల్లాలోని విజిలెన్స్ పోలీసు అధికారులకు సమాచారాన్ని అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో జిల్లాలోని మద్దూరు మండలంలోని నర్సాయపల్లి పిట్టలగూడెంలోని 20 మందిపై కేసులు నమోదయ్యాయి. "మీపై కేసులు నమోదయ్యాయి. నోటిసులు అందిన వెంటనే అధికారులను సంప్రదిస్తే ఉపసంహరిస్తారు. లేదంటే అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరుస్తారు."అంటూ విజిలెన్స్ అధికారులు హెచ్చరిస్తుండటంతో నిరక్షరాస్యులైన పేదలు ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. ఓవైపు డీడీలు తీసి విద్యుత్ కనెక్షన్ కోసం ఎదురుచూసే పేదలకు విద్యుత్ కనెక్షన్లు అందించడంతో అధికారులు కాలయాపన చేస్తుండటంతో పాటు మరోవైపు విద్యుత్ చౌర్యం కేసులకు సంబంధించి రూ.500 పెనాల్టీతో పాటు అధికమొత్తంలో ఇష్టానుసారంగా అసెస్‌మెంట్ రుసుం రూ.1072లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ అట్టడుగువర్గాల్లోని పేద కుటుంబాలకు విద్యుత్ వెలుగులు అందించాలని సంకల్పించిన డీడీయుజీజెవై పథకాన్ని నీరుగారుస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.


గుడిసెల్లో కరెంటు సౌకర్యం లేకుండా కాలం వెళ్లదీస్తున్న పేదలు

వచ్చే ఎన్నికల్లో బీసీలకు 50 శాతం టికెట్లివ్వాలి

- బీసీ రిజర్వేషన్లు పెంచాలి
- జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

సిద్దిపేట మునిసిపాలిటీ, జనవరి3: రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు చెందిన వారికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు 50 శాతం సీట్లను తప్పనిసరిగా కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఆర్‌బీగెస్ట్ హౌజ్‌లో విలేఖరులతో మాట్లాడారు. ప్రధాన మంత్రి హోదాలో బీసీ వ్యక్తి ఉన్న ప్రస్తుత తరుణంలోనే జాతీయస్థాయిలో చట్టసభలో రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అవసరమైతే బంద్‌లు, రాస్తారోకోలు, మిలిటెంట్ పోరాటాలకు కూడా వెనుకాడొద్దన్నారు. రాజకీయ పార్టీలన్నీ అగ్రకులాల చేతుల్లో ఉన్నందువల్ల వారు బీసీల సంక్షేమానికి కృషి చేయట్లేదన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ప్రధానితో పార్లమెంట్‌లో బిల్లు పెట్టించాలని డిమాండ్ చేశారు. 50 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో 14 శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉన్నదని ఇటీవల కేంద్రం ఓ ప్రకటనలో తెలిపిందన్నారు. బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 50 శాతానికి పెంచి క్రీమిలేయర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ యాక్టు లాగానే బీసీ యాక్ట్‌ను కూడా తీసుకురావాలని కోరారు. సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేశ్‌యాదవ్, దరిపల్లి చంద్రం, సాగర్ పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య


కదం తొక్కిన నారీలోకం!

- ఊరంతా ఒకే మాట, ఒకే బాట
- మద్యం తాగేది లేదు, అమ్మేది లేదంటూ తీర్మానం
- అమ్మితే రూ.లక్ష జరిమానా
- సంపూర్ణ మద్యపాన నిషేధం పాటిస్తామని ప్రతిజ్ఞ
- మండలంలో మూడో మద్యపాన నిషేధ గ్రామంగా ఘనపూర్

తొగుట, జనవరి 3: మద్యం అమ్మకాలపై నారీలోకం కదం తొక్కారు. గ్రామంలో మద్యం అమ్మినా, తాగినా రూ.లక్ష జరిమానా అంటూ గ్రామచావడి వద్ద తీర్మాణపత్రం రాసుకుని సంతకాలు చేశారు. అనంతరం సంపూర్ణ మద్యపాన నిషేద గ్రామంగా ప్రకటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ తీశారు.

తొగుట మండలం ఘనపూర్ గ్రామంలో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొన్నసాగుతున్నాయి. ఎంతో మంది మద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయి.

ప్రజల్లో మార్పు తేవాలని తొగుట ఎస్ఐ రంగకృష్ణ భావించి గ్రామంలోని యువతలో చైతన్యం తేవడానికి ప్రయత్నించారు. తద్వారా గ్రామంలోని మహిళలతో సమావేశమై మద్యం వల్ల జరిగే అనార్ధాలను వారికి వివరించారు. యువకులు, మహిళల సహకారంతో గ్రామంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా బుధవారం ఘనపూర్ గ్రామానికి తన సిబ్బందితో తొగుట ఎస్ఐ రంగకృష్ణ చేరుకున్నారు. మద్యం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఆ గ్రామ సర్పంచ్ అక్కం స్వామి, ఎంపీటీసీ సభ్యుడు ఎల్లారెడ్డిల నేతృత్వంలో ప్రజలంతా ఏకమై మద్యం తాగం, అమ్మకాలు జరగనివ్వబోమని ఎవరైనా అమ్మినా, తాగినా లక్ష రూపాయల జరిమానా విధిస్తామని తీర్మాణ పత్రం రాసి సంతకాలు చేశారు. అనంతరం సంపూర్ణ మద్యపాన నిషేధం అంటూ ఫ్లెక్సీలు పట్టుకుని ఎస్ఐ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ తీశారు. ఇటీవల మండలంలోనిఎల్లారెడ్డిపేట, కాన్గల్ గ్రామాల్లో ఇదే విధంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన తొగుట ఎస్ఐ రంగకృష్ణ నేడు ఘనపూర్ గ్రామాన్ని ఎంచుకుని ప్రజలను చైతన్య వంతులను చేసి సంపూర్ణ మద్యపాన నిషేద గ్రామంగా తీర్చిదిద్ది శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా తొగుట ఎస్ఐ రంగకృష్ణ మాట్లాడారు. సిద్దిపేట పోలీసు కమిషనర్ సూచన మేరకు పోలీసు కళాబృందం ద్వారా కనువిప్పు కార్యక్రమంతోనే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చామన్నారు. గ్రామంలో నేను సైతం ప్రోగ్రాం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామానికి పోలీసుశాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోకి ఎవరైనాకొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారమందించాలని సూచించారు.



ఘనపూర్‌లో గ్రామంలో ప్రజలతో పాటు ర్యాలీలో పాల్గొన్న పోలీసులు

గజ్వేల్‌కు ఏరియా ఆస్పత్రి మంజూరు

హైదరాబాద్ జనవరి3: ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్‌కు ఏరియా ఆస్పత్రి మజూరైంది. అక్కడున్న ప్రస్తుత 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఏరియాఆస్పత్రిగా మార్పు చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణం కోసం రూ.21.30 కోట్లకు పాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ స్పెషల్ సీఎస్ రాజేశ్వర్ తివారీ ఈ మేరకు జీవో జారీ చేశారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- డీఈవో విజయలక్ష్మి
- లింగారెడ్డిపల్లి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ


పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న డీఈవో

సిద్దిపేట రూరల్, జనవరి 3: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి సూచించారు. సిద్దిపేట మండలం లింగారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పదో తరగతి ప్రత్యేక తరగతులకు వెళ్లి విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలన్నారు. నాణ్యమైన కూరగాయలనే వంటకు వినియోగించాలని చెప్పారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

'ఇచ్చిన హామీలు నెరవేర్చండి'

హుస్నాబాద్, జనవరి3: పట్టణంలో ఆరు నెలల క్రితం ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మైనార్టీ జిల్లా నాయకులు ఎండీ.హసన్, జామామజీద్ అధ్యక్షుడు భాషుమియా, షబ్బీర్, ఇంతియాజ్, అయూబ్ తెలిపారు. ముస్లిం మహిళలకు 200 కుట్టుమిషన్లు ఇస్తామని, షాదీఖానాకు రూ.కోటి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికీ ఆ హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. నిధులు మంజూరు చేసి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. నిరుపేద ముస్లింలను ఆదుకోవాలని వారు కోరారు.

హలో ఆంధ్రజ్యోతి

ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9985410904, 738671292
చందాదారుడిగా చేరేందుకు,
పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
9948464409, 9985425475

మీ ప్రాంత సమస్యలను,
మీరు చూసిన విశేషాలను
మా విలేకరులకు
చెప్పేందుకు కాల్ చేయండి.
లేదా సమాచారాన్ని ఈ
నంబర్లకు వాట్సప్ చేయండి

కొమురవెల్లి రూరల్	9494614434
దుబ్బాక	9885890050
మిరుదొడ్డి	9177858036
తొగుట	9866165607
చేర్యాల	9951753043
చేర్యాల టౌన్	9490455655
చిన్నకోడూర్	9704962622
నంగునూర్	9989149406

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

దుబ్బాక/మిరుదొడ్డి, జనవరి 3: దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. దుబ్బాక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో, సీఐటీయూ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో, కస్తూరీభా విద్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ వేల్పుల గౌతమిమహేష్, ఎంఈవో వెంకటయ్య, యూటీఎఫ్ అధ్యక్షుడు విశ్వనాథం, బొంబాయి శ్రీను, కృష్ణ, రాములు, పవన్, వనిత, పుష్పవేణి, సుప్రియ, జలజ, ఆశిర్వాదం పాల్గొన్నారు. మిరుదొడ్డిలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు బైరయ్య, స్వామి, రాములు, నాయకులు దుర్గారెడ్డి, రాధకిషన్, రాములు, మల్లయ్య, సత్యనారాయణ, రాములు, దళిత సంఘాల నాయకులు ప్రసాద్, కిషన్, స్వామి, లింగుపల్లి, అందెలో ప్రసాద్, కిషన్, యాదగిరి, ఎల్లం, సీసీసీ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీన్ పాల్గొన్నారు. దుబ్బాక జడ్పీజీహెచ్ఎస్ పాఠశాలలో స్వేరోస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, విజయ లక్ష్మి, విజయ్, అజయ్, లక్ష్మన్, కనకారెడ్డి, వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు గోపాల స్వామి, భాస్కర్, రామకృష్ణ, చంద్రారెడ్డి, సాదిక్, ఎల్లం, ప్రశాంత్ పాల్గొన్నారు.




దుబ్బాక కస్తూర్బా పాఠశాలలో నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ, మిరుదొడ్డిలో టీఆర్ఎస్ నాయకులు




ఐనాపూర్‌లో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం, ఘనపూర్‌లో నివాలులర్పిస్తున్న విద్యార్థులు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

చేర్యాల, జనవరి 3: కొమురవెల్లి మండలం అయినాపూర్ ఎంపీపీఎస్‌లో మహిళా ఉపాధ్యాయులు హెచ్ఎం పి.స్వరూప రాణి, పి.శోభారాణి, కె.కళ్యాణి, ఎం.రాజ్యలక్ష్మి లను తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎన్.బాపురెడ్డి, ఎం.భాస్కర్ పాల్గొన్నారు. చేర్యాలలో సీపీఎం కార్యాలయంలో సీఐటీయూ నాయకురాలు దాసరి కళావతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొంగరి వెంకట్‌మావో, ముస్త్యాల ప్రభాకర్, తాటికొండ శ్రీనివాస్, జయరాములు, కొంగరి శ్రీధర్, దండమైన పోశయ్య, రాళ్లబండి చందు పాల్గొన్నారు. కొమురవెల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తి రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దాసరి ప్రశాంత్, తాడూరి మల్లేశం, దేవకుమార్, నరేశ్, శారద, ప్రశాంత్, కృపాకర్, పరమేశ్వర్, సాయిలు, ఆగంరెడ్డి, ప్రవీణ్, నరేశ్ పాల్గొన్నారు.

తొగుటలో

తొగుట, జనవరి 3: కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ జిల్లా కోఆర్డినేటర్ సుకూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో తొగుట మండలం ఘనపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆధునిక భారతంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేసి పేదప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు భైరారెడ్డి, రాజు, రాములు, విష్ణు, లింగం, మహిళా హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చేర్యాల, జనవరి 3: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018క్యాలెండర్‌ను బుధవారం కొమురవెల్లిలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మేరుగు కృష్ణ, నాయకులు ముత్యం నర్సింహులు, తాళ్లపల్లి రాజు, పుల్లం భిక్షపతి, మేరుగు శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, బుడిగె గురువయ్య, లింగంపల్లి వెంకటేశ్, బత్తిని నర్సింహులు, నారాయణ పాల్గొన్నారు.

దుబ్బాకలో

దుబ్బాక, జనవరి 3: ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో వెంకటయ్య బుధవారం దుబ్బాకలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి రంగారావు, మండలాధ్యక్షుడు ఉండ్రాల రాజేశం, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, నాయకులు నాగేశ్వర్, రవీందర్, గురవయ్య పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసిన టీఆర్ఎస్వీ నాయకులు



ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు అభినందనలు తెలుపుతున్న టీఆర్ఎస్వీ నాయకులు

చేర్యాల, జనవరి 3: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులవడంపై హర్షం వ్యక్తంచేస్తూ చేర్యాల, కొమురవెల్లి మండలాల టీఆర్ఎస్వీ నాయకులు బుధవారం ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్లు మంగోలు చంటి, ఏర్పుల మహేశ్, నాయకులు బాబు, భిక్షపతి, అరుణ్ తదితరులు కొమురవెల్లి మల్లన్న ప్రసాదం అందించి, అభినందనలు తెలిపారు.

ప్రజలతో మమేకమవ్వాలి: ఏసీపీ మహేందర్



టీఎస్ కాప్స్‌పై సిబ్బందికి సూచనలిస్తున్న ఏసీపీ మహేందర్

చేర్యాల: ఫ్రెండ్లీ పోలిసింగ్‌లో భాగంగా ప్రజలతో మమేకమవ్వాలని హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ చేర్యాల పోలీసులకు సూచించారు. బుధవారం రాత్రి చేర్యాల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. డీజీపీ మహేందర్ రెడ్డి ఇటీవల సిద్దిపేట జిల్లా పర్యటన నేపథ్యంలో టీఎస్ కాప్స్ తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ విషయమై చేర్యాల పోలీసులకు ఏసీపీ తగు సూచనలందించారు. అంతకుముందు గుర్జకుంట శివారులో చేపట్టనున్న పెట్రోల్‌పంప్ ఎన్వోసీ విషయమై స్థల పరిశీలన చేశారు.

ఉపఎన్నికలో విజయ సాధనకు పాటుపడాలి

- నంగునూరు నాయకులకు పొన్నాల సూచన

చేర్యాల, జనవరి 3: చేర్యాల మండలం ఆకునూరు ఎంపీటీసీ–1 ఉప ఎన్నికలో విజయం సాధించుటకు పార్టీ నాయకులు, శ్రేణులు ఐక్యతతో పాటుపడాలని టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య సూచించారు. జనగామ జిల్లా నర్మెట్ట మండలం తరిగొప్పులలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పొన్నాల మాట్లాడారు. కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేసిన తాటికొండ వేణు, సుంకరి శ్రీధర్‌లతో స్థానిక నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలను నాయకులకు పొన్నాల సూచించారు. పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ము రవి, నాయకులు ఆది శ్రీనివాస్, ముస్త్యాల యాదగిరి పొన్నాలను కలిశారు.



పొన్నాలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మాకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

- మున్నూరుకాపు సంఘం డిమాండ్

చేర్యాల టౌన్, జనవరి 3: జనాభాలో సముచితంగా ఉన్న మున్నూరుకాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ.1000కోట్ల బడ్జెట్ కేటాయించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు బండి పద్మ కోరారు. బుధవారం చేర్యాలలో జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. మున్నూరుకాపులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, సంఘం జిల్లా అధ్యక్షుడు నాయకం మల్లయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు తాడెం రంజితకృష్ణమూర్తి, నాయకులు గాజుల రాజయ్య, ఆది శ్రీనివాస్, కొట్టె చంద్రమౌళి, శ్రీకాంత్, పాల లక్ష్మినారాయణ, అవుచర్ల మల్లేశం, అవుశర్ల కృష్ణ, కాశెట్టి భాగయ్య, పి.చంద్రం, రవి, వెంకటేశం, కిశోర్ పాల్గొన్నారు.

దేవేందర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

- ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్
- దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

చేర్యాల, జనవరి 3: మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్‌చేస్తూ బుధవారం కొమురవెల్లిలో ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దిష్టి బొమ్మను దహనంచేశారు. టీఆర్ఎస్ నాయకులు దళితులపై కపట ప్రేమను కనబరుస్తుండడడం తగదన్నారు. దళిత యువకులను దూషించి, దాడి చేయించిన దేవేందర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసునమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రశాంత్, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి మ్యాకల కృపాకర్, నాయకులు తాడూరి ప్రశాంత్, సాయిలు, పరమేశ్వర్, దేవకుమార్, నరేశ్, ప్రవీణ్, మల్లేశం పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

అంగన్‌వాడీ భవనాన్ని పూర్తిచేయాలని వినతి

మిరుదొడ్డి, జనవరి 3: మిరుదొడ్డిలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్‌చేస్తూ ఛత్రపతి యూత్ సభ్యులు యాదగిరి, గోపి బుధవారం మిరుదొడ్డి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్లీకార్జున్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మిరుదొడ్డి బీసీ కాలనీలో అంగన్‌వాడీ భవనం ఇరుకైన అద్దె భవనంలో కొనసాగుతోందన్నారు. వసతులు లేక అంగన్‌వాడీ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తిచేయించి, చిన్నారులను ఇబ్బందులను తొలగించాలని కోరారు. వారివెంట యూత్ సభ్యులు సందీప్, రామాచారి, మల్లేశం, రాము, ఎల్లం, నాంపెల్లి తదితరులు ఉన్నారు.

'మందకృష్ణను వెంటనే విడుదలచేయాలి'

చేర్యాల, జనవరి 3: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణను విడుదల చేయాలని కోరుతూ బుధవారం జిల్లా నాయకుడు మల్లిగారి యాదగిరి, నాయకులు దర్శనం వెంకన్న, సనవాల ప్రసాద్, కర్రోల్ల నవజీవన్, బండ అయిలయ్య, పోతుగంటి కరుణాకర్, పెద్దింటి హరీశ్‌బాబు తహసీల్దారుకు వినతిపత్రం అందించారు.

'కాలేజీ ఏర్పాటు చేయాలి'

మిరుదొడ్డి, జనవరి 3: మిరుదొడ్డిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట కమలాకర్‌రెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం మిరుదొడ్డిలో నిరూపయోగంగా ఉన్న డిగ్రీ కళాశాల భవాన్ని సందర్శించి, విద్యార్థులతో కలిసి

సావిత్రీ బాయి స్ఫూర్తితో ముందుకు సాగాలి

›› జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి

చిన్నకోడూరు, జనవరి 3: పురుషాధికారాన్ని ఎదిరించి మహిళల హక్కులను సాధించిన సావిత్రి బాయి పూలే జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా విద్యాదికారి విజయలక్ష్మి సూచించారు. అల్లీపూరు కస్తూర్బా గాంధీ వసతి గృహంలో బుధవారం స్వేరోస్ ఇంటర్నేషనల్ సంస్థ చిన్నకోడూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకల్లో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షుడు తరికె సత్యానారాయణ, జీపీడీవో మహతి లక్ష్మి, పాఠశాల ఎస్వో శారద, సువర్ణాదేవి, మాదవి, శోభారాణి, స్వేరోస్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్ధన్, ఏవీయం కార్యాదర్శి నరేశ్, ఈసీ మెంబర్ ఎస్. గణేశ్, మండలాధ్యక్షుడు ఎస్.సుధాకర్, సభ్యులు శ్రావణ్, శివ, ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాల బాలికలకు కాస్మోటిక్ కిట్‌ను డీఈవో విజయలక్ష్మి, జీపీడీవో మహతిలక్ష్మి పంపిణీ చేశారు. సమచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, గణేష్, కనకరాజు, మల్లేశం, శ్రావణ్, సంపత్ పాల్గొన్నారు. బీసీటీప ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి దంపతుల సేవలను గుర్తుచేసుకున్నారు.





సిద్దిపేటలో నివాళులర్పిస్తున్న బీసీ బహుజన సంక్షేమ సంఘం నాయకులు, నంగునూరులో మాల మహానాడు నాయకుల నివాళి

సిద్దిపేటలో జయంతి వేడుకలు

సిద్దిపేట టౌన్, అర్బన్, జనవరి 3: ఇందిరా నగర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిపి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామస్వామి, సామాజిక తెలంగాణ జిల్లా కన్వీనర్ జాన్ వెస్లీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ, చంద్రశేఖరాచారి, జిల్లా అధ్యక్షుడు కట్కూరి రవీందర్, సొప్పరి సుదర్శన్, భూమయ్య, లక్ష్మణ్, వాసు, యాదగిరి, చందు, నర్సయ్య, దేవేందర్, రాము, విష్ణు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ పూల మాల వేసి నివాళులర్పించారు. జనవరి 3ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్‌కి వినతిపత్రం సమర్పించారు. ఆయనవెంట జిల్లా అధ్యక్షుడు పోతుగంటి కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి కె.ఎస్.అనిల్, ఉపాధ్యక్షులు కొంపెల్లి విజయకుమార్, కోటని తిరుపతి పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాల స్వామి, యాదగిరి, ఈశ్వర్, సంజూ, మను, రమేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, టీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రం, కార్యదర్శి కనకయ్య, జిల్లా అధ్యక్షుడు రామస్వామి, ప్రధాన కార్యదర్శి రాజు పాల్గొన్నారు.



ఇందిరా నగర్‌లో విద్యార్థుల నాటిక ప్రదర్శన

నంగునూరులో

నంగునూరు, జనవరి 3: నంగునూరులో బుధవారం సావిత్రి బాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాల మహానాడు యూత్ కన్వీనర్ రాగుల కృష్ణ, స్వేరోస్ జిల్లా ప్రతినిధి బోజు నరేష్, మాల మహానాడు జిల్లా గౌరవాధ్యక్షుడు జెల్లా మహేందర్, దళిత, బహుజన, ప్రజా సంఘాల నాయకులు దేవులపల్లి పరశురాములు, పులి రవి, మాలమహానాడు జిల్లా కన్వీనర్ సానాదుల బాల పోచయ్య, దేవులపల్లి మల్లేష్, రాగుల శ్రీనివాస్, బోజు తిరుపతి, స్వేరోస్ మండల ఉపాధ్యక్షుడు దేవులపల్లి బడే ప్రశాంత్, బోజు గౌతమ్ రాజు, ఎడ్ల ప్రమోద్, విష్ణు, దేవులపల్లి, రమేష్, చింటూ, నవీన్ పాల్గొన్నారు. సావిత్రీబాయి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

కలెక్టరును కలిసిన టీఎన్జీవో నేతలు

సిద్దిపేట రూరల్, జనవరి 3: టీఎన్జీవో నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘం తాలూకా అధ్యక్షుడు అశ్వక్ హమ్మద్, కృష్ణమూర్తి, జనార్దన్, నాగజ్యోతి, ప్రవీణ్, కనకయ్య కలెక్టర్‌ను కలిశారు.

లక్ష్మీదేవిపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

సిద్దిపేట రూరల్, జనవరి 3: సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్మిదేవిపల్లిలో ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 'నేను సైతం' కార్యక్రమం ద్వారా, ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలో 10సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కమిషనర్ సూచన మేరకు పోలీసు శాఖ తరపున ఈ గ్రామనికి సహాయ సహకారాలు అందిస్తామని ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది ఎల్లవ్వ, ఎంపీటీసీ దండు రాజు, నాయకులు భిక్షపతి పాల్గొన్నారు.

7న ముగ్గుల పోటీలు

సిద్దిపేట, జనవరి 3: వాసవీ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో 7న స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు శివ్వ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనాలనుకునే వారు సొంతంగా ముగ్గుల సామగ్రి తెచ్చుకోవాలన్నారు. 5వ తేదీ రాత్రి 7గంటల్లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9247473611, 9494422848 నంబర్లలో సంప్రదించాలన్నారు.

హైకోర్టు జడ్జిని కలిసిన సిద్దిపేట లాయర్లు

సిద్దిపేట కల్చరల్, జనవరి3: సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాసల వెంకట లింగం ఆధ్వర్యంలో జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జాస్వాల్, హైకోర్ట్ జడ్జి శ్రీ అమరనాథ్ గౌడ్‌ను హైదరాబాదులో బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీని అందించారు. ఆత్మారాములు, వెంకటేశ్వర్లు, గొడుగు రాజేశం, సిద్దిపేట హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఏ.బాపురావు ఆయనను కలిశారు.

పాలమాకులలో సభ

నంగునూరు, జనవరి 3: మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే తాగునీటిని వృధా చేయవద్దని జడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య కోరారు. బుధవారం పాలమకులలో గ్రామ సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ శివశంకర్, పంచాయతీ సెక్రటరీ బాబు, వీఆర్వో అశోక్, మహేందర్ పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై హర్షం

సిద్దిపేట, జనవరి 3: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకాన్ని హర్షిస్తూ సిద్దిపేట పట్టణంలో బుధవారం మునిసిపల్ చైర్మన్ రాజనర్సు ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్వీ నాయకులు సంబురాలు నిర్వహించుకున్నారు. సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన విద్యార్థి ఉద్యమ నేతకు ఈ పదవి దక్కడం సంతోషకరమని మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆ పదవిలో నియమించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు టీఆర్‌ఎస్వీ జిల్లా సమన్వయకర్త మేరుగు మహేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టీఆర్‌ఎస్వీ నాయకులు పెర్క బాబు, మండల అధ్యక్షుడు గజ్వేల్ బాలు, తప్పట పర్శరాములు, నార్లాపురం రామ్మోహన్, సామల్ల రమాకాంత్, కర్రోళ్ల సతీష్, శ్రీనివాస్(డాలీ), గోవిందారం రవి, అశోక్, శ్రీకాంత్, రాకేష్, జై పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు

చిన్నకోడూర్, జనవరి 3: చిన్నకోడూర్ మండల అధ్యక్షుడు ములకల కనకరాజు ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముక్కిస సత్యానారాయణరెడ్డి, గంగాపూర్ సర్పంచ్ ఎర్ర సంజీవు బుధవారం హైదరాబాదులో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

సిద్దిపేటను ఆదర్శంగా తీసుకుంటాం

›› మంచిర్యాల
మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్

సిద్దిపేట మునిసిపాలిటీ , జనవరి 3: అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సిద్దిపేటను ఆదర్శంగా తీసుకొని తమ పట్టణాన్ని కూడా అలాగే తీర్చిదిద్దుతామని మంచిర్యాల మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఆయన సిద్దిపేట మునిసిపాలిటీని సందర్శించి పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. డీఆర్సీ సెంటర్, సేంద్రియ ఎరువుల తయారీ, వైకుంఠధామం, స్మృతివనం తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఆయనవెంట సిద్దిపేట మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ఉన్నారు.



డీఆర్సీ సెంటర్‌ను పరిశీలిస్తున్న శ్రీకాంత్

డీసీఎస్వోను కలిసిన 'ఎల్‌పీజీ' నాయకులు



డీసీఎస్వోకు పుష్పగుచ్ఛంఅందజేస్తున్న ఎల్‌పీజీ అసోసియేషన్ నాయకులు

సిద్దిపేట కల్చరల్, జనవరి 3: సిద్దిపేట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లును బుధవారం ఆయన కార్యాలయంలో ఎల్‌పీజీ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడుఉ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి మహేష్‌కుమార్ ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.

మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని వినతి

సిద్దిపేట కల్చరల్, జనవరి3: ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వహీద్‌ఖాన్ బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్‌కు వినతి పత్రం అందించారు. ముస్లిం పేద ఆడబిడ్డకు షాదీ ముబారక్ పథకం కింద వివాహనికి ఒకరోజు ముందుగానే కానుకను అందజేస్తామని చెప్పి, వివాహం జరిగి నెలలు గడిచినా ఇవ్వకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. ఉర్దూను రెండో అధికార భాషగా చేస్తామన్న మాటను అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఆయనవెంట మైనారిటీ సెల్ నాయకులు మొహినొద్దీన్, ఆజీమ్ హుసేన్, కలీమొద్దీన్, ఎండి. ఖాజా, సల్మాన్ తదితరులున్నారు.

'మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి'

సిద్దిపేట అర్బన్, జనవరి 3: ఎస్సీ వర్గీకరణకు పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎమ్ఎస్ఎఫ్ జాతీయ నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి రోమాల బాబు మాదిగ అన్నారు. బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించి మాట్లాడారు. గాంధేయ మార్గంలో ఉపవాస దీక్ష చేపడతామన్న మందకృష్ణను అరెస్టు చేయడం సమంజసమం కాదన్నారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని కోరారు. విడుదల చేయకపోతే ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. వారివెంట బాబు, అశోక్, చంద్రం, వెంకటరమణ, నరేష్ తదితరులు ఉన్నారు.

మాటల సర్కార్ కాదు.. చేతల ప్రభుత్వం

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, జనవరి 3: ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండలంలోని గూడెం గ్రామంలో రూ.12లక్షలతో చేపట్టిన వీవో బిల్డింగ్ రూ.10లక్షలతో చేపడుతున్న వైకుంఠధామం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని... చేతల ప్రభుత్వం అని అన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులే దీనికి నిదర్శనమని తెలిపారు. మూడు నెలల్లోనే మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని, మిడ్ మానేర్ ప్రాజెక్టు వరద కాలువ ద్వారా సంవత్సరం లోగా గ్రామానికి నీరు అందుతుందని తెలిపారు. గూడెం నుంచి తాళ్లపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణాన్ని త్వరలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. రూ.20లక్షలతో గ్రామంలో మరిన్ని సీసీ రోడ్లు వేసి మట్టి రోడ్డు లేకుండా చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్వే చేస్తే టీఆర్ఎస్ పార్టీ మళ్లీ తిరిగి అధికారంలోకి వస్తుందని తేలిందన్నారు. రాష్ట్రంలో కంటి నిండా కరెంట్ వెలుగులు నిండాయని నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని అలాగే పాఠశాల చుట్టు ప్రహరీ నిర్మించాలని సర్పంచ్ లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.


వైకుంఠధామం పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

టీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు హాజరైన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో గ్రామంలోని టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100మంది నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి రసమయి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలను ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని తెలిపారు. అనంతరం బేగంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బెజ్జంకి మండల పరిషత్‌లో ప్రజాప్రతినిధులతో గ్రామాల అభివృద్ధి, వైకుంఠధామాల నిర్మాణాలపై రసమయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

చేపట్టిన పనులను త్వరగతిన పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఇందులో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మారెడ్డి, నర్సయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం సుధాకర్, పార్టీ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌గుప్తా, జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి, గ్రామాధ్యక్షుడు పోశమల్లు, శంకర్‌బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు మహిళలున్నారు.

సావిత్రి బాయి పూలే అవార్డు అందుకున్న మల్లేశం

హుస్నాబాద్, జనవరి 3: పట్టణానికి చెందిన కవి, రచయిత వడ్డెపల్లి మల్లేశం బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో సావిత్రిబాయి పూలే అవార్డును సావిత్రి బాయిపూలే ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు అందజేశారు. మల్లేశం ఈ అవార్డు అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

'టీకాలు వేయించాలి'

కోహెడ, జనవరి 3: ప్రభుత్వం పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు తప్పకుండా వేయించాలని పశువైద్యాధికారి అర్చన క్రాంతి అన్నారు. బుధవారం మండలంలోని తీగలకుంటపల్లి, మైసంపల్లి గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా 147 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంఆర్పీఎస్ ధర్నా

మద్దూరు జనవరి 3 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ మండలాధ్యక్షుడు సుందరగిరి భాస్కర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కనకస్వామి, ఆదాం, సుదర్శన్, భాస్కర్, మధుసూదన్, రాజు, ప్రశాంత్, యాకూబ్ ఉన్నారు.

షటిల్ కిట్టు అందజేత

బెజ్జంకి, జనవరి 3: మండలంలోని శిలాపూర్ గ్రామంలోని శాలివాహన యూత్, జీపీ యూత్ సభ్యులకు టీఆర్ఎస్ యూత్ నాయకుడు రావుల రాజు షటిల్ కిట్లను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాములు, పర్శరాములు, కోటి, మహేష్, నర్సయ్య, శ్రీధర్, మహేష్, శేఖర్,తదితరులున్నారు.

'రాజిరెడ్డి చిరస్మరణీయుడు'

హుస్నాబాద్‌రూరల్, జనవరి 3: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి మాజీ సర్పంచ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కొమ్మెర రాజారెడ్డి సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి పేర్కొన్నారు. బుధవారం పొట్లపల్లిలో రాజారెడ్డి సంతాపసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మాజీ సర్పంచ్ కేడంలింగమూర్తి, సింగిల్‌విండోడైరెక్టర్ అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, పొట్లపల్లి సర్పంచ్ చుక్కశ్రీనివాస్, ఎంపీటీసీ గడ్డంమల్లవ్వ, కొయ్యడ సృజన్‌కుమార్, బీజేపీ మండలాధ్యక్షుడు వేముల దేవేందర్‌రెడ్డి, చిట్టిగోపాల్‌రెడ్డి, సీపీఎం కొయ్యడకొంరయ్య, సీపీఐ మాడిశెట్టిశ్రీధర్, టీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

ఘనంగా సావిత్రీబాయి జయంతి వేడుకలు

హుస్నాబాద్, జనవరి 3 : హుస్నాబాద్ పట్టణంలో చదువుల తల్లి సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పిడిశెట్టి రాజు, కౌన్సిలర్ దండి లక్ష్మీ, తదితరులున్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్‌పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు దబ్బెడ యాదయ్య, తొందరు ఎల్లయ్య బహుజన్, ద్యాగల వెంకటేష్, తదితరులున్నారు. మండలంలోని పొట్లపల్లిలో తెలంగాణ యువజన విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు చుక్క రమేష్, బోనగిరి సదానందం, బోయిని సదానందం, పాల్గొన్నారు. పోతారం (ఎస్)లో పూలే, అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఇందులో వీణరాణి, ఉమారాణి అనే ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాదెపాక రవీందర్, పూలే అంబేద్కర్ సేవా సమితి జిల్లా కన్వీనర్ ఎనగందుల శంకర్, బీసీ సంఘం నాయకులు చొప్పరి శ్రీనివాస్ హెచ్ఎం శ్రీనివాస్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సావిత్రీబాయికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బోర్లను సీజ్ చేసిన అధికారులు

హుస్నాబాద్‌రూరల్, జనవరి 3: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో ఊరచెరువులో ప్రభుత్వ అనుమతి లేకుండా వేసిన రెండు బోరుబావులను బుధవారం హుస్నాబాద్ ఆర్ఐ రత్నాకర్‌రెడ్డి, వీఆర్వోలు సీజ్‌చేశారు. గ్రామానికి చెందిన పోలు కొంరయ్య అనే వ్యక్తం కొన్ని రోజుల క్రితం ఊరచెరువులో రెండు బోర్లను వేశారు. ఎవరి అనుమతి తీసుకోకుండా బోర్లు వేశారని కొందరు గ్రామస్థులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్ఐ రత్నాకర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి పంచనామ చేసి అనుమతి లేకుండా వేసిన రెండు బోర్లను సీజ్ చేశారు. ఇందులో వీఆర్వో, వీఆర్ఏ, గ్రామస్థులు శ్యాంసుందర్, కొంరవెల్లి, ఎల్లయ్య, కనుకయ్య, చంద్రమౌళి, శ్రీను, ముక్తార్, ఉన్నారు.


పొట్లపల్లిలో అనుమతి లేకుండా వేసిన బోరును సీజ్ చేస్తున్న ఆర్ఐ, వీఆర్వో

'వృత్తి పనివారికి పరిహారం ఇవ్వాలి'

హుస్నాబాద్‌రూరల్, జనవరి 3: గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంతో ఉపాధి కోల్పోతున్న చేతి వృత్తుల వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయ్యడ కొంరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంతో వృత్తి పనుల వారు ఉపాధి కోల్పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు అనేక ప్రాజెక్టుల నిర్మాణంతో వేలాది తాటి, ఈతచెట్లు మునిగిపోతున్నాయని దీంతో కల్లుగీత కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని వివరించారు. భూచట్టంలో నిర్ణయించిన ప్రకారం పరిహారం అందించి గీత కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి హరీశ్‌రావు కృషి చేయాలని కోరారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

మద్దూరు జనవరి 3 : మండలంలోని వల్లంపట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గ్రామసభ తీర్మాణాలు లేకుండా పనులు చేపట్టడని, నిధులు దుర్వినియోగం చేశాడని ఆరోపిస్తూ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీపీవో ఆదేశాలతో బుధవారం గ్రామపంచాయతీలో వార్డు సభ్యుల సమక్షంలో ఏర్పాటు చేసిన గ్రామసభ సమావేశంలో ఇన్‌చార్జీ ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ విచారణ చేపట్టారు. ఈ విషయమై ఎంపీడీవో మాట్లాడారు. గ్రామ ఉపసర్పంచ్ వేల్పుల రమేష్, వార్డు సభ్యులు కవిత, శశిరేఖ గత సంవత్సరం సెప్టెంబర్ 23. 2017లో డీపీవోకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డు సభ్యులను విచారణ చేసి రికార్డు చేశామన్నారు. ఈ సందర్భంగా రికార్డులను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూళ్ల ఆనందం, పంచాయతీ సెక్రటరీ కందకట్ల శ్రీధర్, వార్డు సభ్యులున్నారు.


వల్లంపట్లలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేపడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

'బోస్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి'

హుస్నాబాద్‌రూరల్, జనవరి 3: భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నిర్మాణాత్మకంగా ఉద్యమాన్ని చేపట్టిన నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ జయంతి ఉత్సవాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్‌బీ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మాచర్ల శ్రీజన్ కోరారు. జనవరి 23న నిర్వహించే చంద్రబోస్ జయంతి వేడుకలను దేశ్ ప్రేమ్ దివస్‌గా నిర్వహించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరికృష్ణ, గణేష్, హరీష్, రంజిత్, సాయి, విజేష్, శేఖర్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బెజ్జంకి/కోహెడ, జనవరి 3: ఎస్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర మానిటరింగ్ నోడల్ అధికారి కోట లక్ష్మారెడ్డి, బెజ్జంకి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఎస్టీయూక్యాలెండర్‌ను ఎంఈవో పావణి ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ రవీందర్, జిల్లా బాధ్యులు కనుకయ్య, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు గుండా శ్రీనివాస్ ఉన్నారు.

సావిత్రీబాయికి ఘన నివాళి

గజ్వేల్, జనవరి 3: ఉక్కు మనిషి సావిత్రీ బాయిఫులే అని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ అన్నారు. సావిత్రిబాయి 187వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం ఆమె చిత్రపటానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంట శంకరయ్యతో కలిసి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రీబాయిఫులే చిన్నతనం నుంచే సామాజిక భావాలు కలిగిన వ్యక్తి అన్నారు. మహారాష్ట్ర లోని ఓ చిన్న పల్లెటూరిలో పుట్టిన ఆమె అంచెలంచెలుగా ఎదిగి భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా దళిత, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు చెప్పిన ధీశాలి అన్నారు. ఆమె జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వారివెంట దళిత సంఘాల నాయకులు స్వామి, యాదగిరి తదితరులున్నారు.


సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు


చేబర్తిలో సావిత్రీబాయిపూలే జయంతిని నిర్వహిస్తున్న చిన్నారులు


ఎస్సీ గురుకుల పాఠశాలలో మహాత్మాజ్యోతి-బాపూలే, సావిత్రీబాయిగా విద్యార్థులు

మర్కుక్ మండలంలో

మర్కుక్, జనవరి 3: చదువుల తల్లి సావిత్రీబాయిపూలే 187వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని చేబర్తి, ఎర్రవల్లి, మర్కుక్ గ్రామాల్లో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాలని యాదగిరి, కనకరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింలు, శేఖర్, వాసు, రుక్మిణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కొండపాక మండలంలో

కొండపాక, జనవరి 3: సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు కొండపాక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు.

రాయపోల్ మండలంలో

రాయపోల్, జనవరి 3: సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా బుధవారం రాయపోల్‌లో ఆమెకు ఘన నివాళులర్పించారు. ఆమె అడుగు జాడల్లో నడుచుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, విష్ణు, కార్తీక్, యాదగిరి తదితరులున్నారు.

జగదేవ్‌పూర్ మండలంలో

జగదేవ్‌పూర్, జనవరి 3: సావిత్రీబాయి జన్మదిన వేడుకలను జగదేవ్‌పూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్సీ వద్ద పీఆర్టీయూ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో కూడా వేడుకలు నిర్వహించారు. ఎస్సీ గురుకుల పాఠశాలలో మహాత్మాజ్యోతిబాపూలే, సావిత్రీబాయిపూలేల వేషాధారణలో విద్యార్థులు అలరించారు.

ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు శశిధరశర్మ, వెంకటేశ్వర్‌రెడ్డి, టీటీఎఫ్ నాయకులు శ్రీనివాస్‌రావు, శంకర్, నాయకులు లింగం, ఎల్లం, రజిత, గాయత్రి, లింగస్వామి తదితరులున్నారు.

ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీప్రసాద్

గజ్వేల్, జనవరి 3: నిరుపేదల ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీప్రసాద్ కోరారు. గజ్వేల్ పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గజ్వేల్, జగదేవ్‌పూర్, రాయపోల్ మండలాలకు చెందిన బ్యాంకర్లు, ఎంపీడీవోలతో నాబార్డు ఏజీఎంతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థికాభివృద్ధికి, ప్రభుత్వ పథకాల ఆమలుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. మండలాల వారీగా రబీ రుణాలు, రబీ ఇన్సూరెన్స్, ఎస్సీఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సంబంధించిన వాటిపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం రమేష్, డైరెక్టర్ రాజు, డీఆర్‌డీఏ ఏపీడీ శ్రీనివాస్, ఎంపీడీవోలు వెంకటేశ్వర్ రావు, ఏవో ప్రవీణ్, ఈవోఆర్డీ యాదన్న, బ్యాంకు మేనేజర్లు కృష్ణ, ఇంద్రజిత్, సత్యనారాయణ, రమణారావు, ఆయాశాఖల అధికారులు తదితరులున్నారు.


బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌డీఎం లక్ష్మీప్రసాద్

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

కొండపాక జనవరి 3: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. కొండపాక మండలం పిట్టలవాడ వరకు నిర్మించనున్న రోడ్డు పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కనీస వసతులు, రోడ్డు రవాణా సౌకర్యాలను ఏర్పరచడానికి తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలను మంజూరు చేసిందన్నారు. ప్రయాణాలకు ఇబ్బందులేకుండా సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నారన్నారు. గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. దమ్మక్కపల్లి నుంచి పిట్టలవాడ వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, బాలమణి, మల్లేశం, రాజు తదితరులున్నారు.


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దేవేందర్‌రెడ్డి

పాఠశాలలను పరిశీలించిన స్టేట్ మానిటరింగ్ టీమ్

రాయపోల్, జనవరి 3: రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో బుధవారం స్టేట్ మానిటరింగ్ టీం పర్యటించింది. దౌల్తాబాద్, రాయపోల్ లలోని ప్రైమరీ స్కూళ్లు, అనాజీపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఇటీవల ఆరు నెలలపాటు కనీస సామర్థ్యంపై నిర్వహించిన ప్రోగ్రాం వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల పురోగతిని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, ఎంఈవో, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

మర్కుక్, జనవరి3 : మండల పరిధిలోని పాములపర్తిలోని సీతారామాలయంలో సీతారాముల కల్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్గల్ గ్రామానికి చెందిన తూంకుంట శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ హనుమంతరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాములపర్తి గ్రామంతో పాటు గౌరారం, వర్గల్, మర్కుక్, యిప్పలగూడెం, పాతూర్ తదితర గ్రామాల భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ములుగు, జనవరి 3: గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, రానున్న రోజుల్లో గ్రంథాలయాల్లో మంచి సౌకర్యాలు కల్పించి విద్యావేత్తలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సీఎం కేసీఆర్ ఆలోచన చేస్తున్నారన్నారు. గత పాలకులు గ్రంథాలయాల అభివృద్ధిని పట్టించుకోలేదని తెలంగాణ వచ్చాక అన్నిరంగాల్లోను సీఎం, మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ జడ్పీటీసీ రామచంద్రం, గుండరంగారెడ్డి, ములుగు సర్పంచ్‌కైలాసం, ఎంపీటీసీ కిష్టయ్య తదితరులున్నారు.


ములుగు గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న లక్కిరెడ్డి

పోలీసుల శ్రమదానం

జగదేవ్‌పూర్, జనవరి 3: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీశైలం, పోలీస్ సిబ్బంది శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఎస్ఐ శ్రీశైలం, ఏఎస్ఐ ప్రకాశ్, హెడ్‌కానిస్టేబుళ్లు రమణారెడ్డి, బాలమల్లయ్య, కానిస్టేబుళ్లు అశోక్, పరశురాం, శ్రీనివాస్, సత్యనారాయణ, స్వామి, నాగరాజు తదితరులున్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

రాయపోల్, జనవరి 3: దౌల్తాబాద్‌లోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు షైనీ మాత ఆశ్రమ నిర్వాహకులు బుధవారం సుమారు 80మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మీనునీరాల మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధులు జీవీరాల, సబిత, తహసీల్దారు నరేందర్, ఎస్ఐ మన్నెస్వామి, హెచ్‌ఎం రుక్మిణీ, ఎంపీటీసీ ఉమాదేవి, వార్డెన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రాయపోల్, జనవరి 3: మహిళా ఉపాధ్యాయులకు ఛైల్డ్ కేర్ లీవులను వర్తింపజేయాలని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు సతీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దౌల్తాబాద్‌లో క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నర్సమ్మ, టీపీటీఎఫ్ నాయకులు రామకృష్ణ, సత్యనారాయణ, ఉమారాణి, జగన్, పద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

7న పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

వర్గల్, జనవరి 3 : ఈ నెల 7వ తేదీన గజ్వేల్ మండలం, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను నిర్వహించనున్నట్లు గజ్వేల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అతెల్లి లక్ష్మయ్య బుధవారం తెలిపారు. గజ్వేల్ నియోజక వర్గం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు పాండురంగం ఆధ్వర్యంలో, జగదేవ్‌పూర్ వైశ్యసంఘం సముద్రాల హరినాథ్ పర్యవేక్షణలో, గజ్వేల్ మండల, పట్టన సంఘం ఎన్నికలు స్థానిక రామాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యులు సకాలంలో హాజరై ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు.

'ఉద్యోగంలో చేసిన సేవలే గుర్తుండిపోతాయి'

కొండపాక, జనవరి 3: ప్రతి ఉద్యోగి తాను సర్వీసులో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయని కుకునూర్‌పల్లి ఎంపీటీసీ సభ్యురాలు కొలసద్గుణ అన్నారు. కుకునూరుపల్లి పోస్టు ఆఫీసులో ఈడీడీపీగా పనిచేస్తున్న కోల బాలయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం కుకునూర్‌పల్లిలో జరిగింది.

భూ మాయాజాలం

- భూముల కొనుగోలులో అప్రమత్తత తప్పనిసరి
- పరిశీలనే ముఖ్యం
- అప్రమత్తతే ఆయుధం



మర్కుక్, జనవరి 3: నివసించేందుకు ఓ ఇల్లు. వృద్ధాప్యంలో ఆసరా కోసం ఓ ఎకరం భూమి ఉండాలనేది ప్రస్తుతం సమాజంలోని సామాన్యుడి కోరిక. చాలీ చాలని వేతనంలో కొంత దాచుకుని చాలా మంది సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నారు. అలాగే ఎంతో కొంత భూమిని కొనుక్కోవాలని ప్రయత్నిస్తారు. తీరా ఆ స్థలం కొన్నాక అది ప్రభుత్వ భూమి లేక పేదలకు కేటాయించిన భూమి అని తెలిసి మోసపోతున్నారు. లక్షలు పెట్టి కొన్న తర్వాత అటు భూమి దక్కగా, ఇటు న్యాయస్థానాల చుట్టూ తిరుగలేక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నవారు. జిల్లాలో ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదుల్లో అధిక శాతం భూ సమస్యలపైనే వస్తున్నాయి. అందుకే భూ మోసాలను అరికట్టి సామాన్య ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం భూ ప్రక్షాళన చేపట్టింది. అయితే భూములకు సంబంధించిన వివరాలపై అవగాహన కలిగి ఉంటే మోసపోకుండా ఉండే వీలుంది. అందుకే భూములకు సంబంధించిన వివిధ దస్త్రాల వివరాలు మీకోసం..

ఈ తొమ్మిది రికార్డులే కీలకం

జిల్లాలో భూములు వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నాయి. జిల్లా నుంచే హైదరాబాద్‌కు పూర్తి స్థాయిలో కూరగాయలు ఎగుమతి చేస్తారు. జిల్లా నుంచి ఎక్కువగా సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ తదితర నియోజకవర్గాల పరిధిలో ప్రతి నిత్యం వందల సంఖ్యలో వాహనాల్లో హైదరాబాద్‌కు కూరగాయలు తీసుకెళ్తారు. అలాగే సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల పట్టణాల్లో ఇళ్ల స్థలాల ధరలు అంబరాన్నంటాయి. పట్టణానికి దగ్గరగా ఉండడం వల్ల వ్యవసాయ భూమి ఎకరాకు రూ. 20లక్షల నుంచి రూ. కోటి 50లక్షల వరకు పలుకుతోంది. నివాస స్థలం గజానికి పట్టణాల్లో రూ. 10వేల నుంచి రూ. 60వేల వరకు ఉంది. పెద్ద నోట్ల రద్దు ప్రభావంతో క్రయ విక్రయాలు తగ్గినా.. విలువలు మాత్రం అదే స్థాయిలో ఉన్నాయి.

ఈ అనుకూలతను ఆసరాగా చేసుకుంటున్న కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. చాలా సందర్భాల్లో కొనుగోలుదారులకు రెవెన్యూ రికార్డుపై కనీస అవగాహన లేకపోవడంతో చివరకు దళారుల చేతుల్లో మోసపోతున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ తొమ్మిది రకాల రికార్డులపై అవగాహన కలిగి ఉంటే భూ మాయాజాలం నుంచి తప్పించుకోవచ్చు.



సేత్వార్

రికార్డులను పరిశీలించే క్రమంలో ముందుగా ప్రధానమైనది సేత్వార్. ఈ రికార్డులో ఒక సర్వే నంబర్‌లోని భూమి అనుభవదారు లేదా ఖాతాదారుడిగా ఒక వ్యక్తి పేరు నమోదై ఉంటే అది పట్టాభూమి అని దీనిని కొనుగోలు చేయొచ్చు. ఒకవేళ వర్గీకరణలో గైరాన్, ప్రభుత్వం, పోరంబోకు, బంచరాయి, శిఖంగా నమోదైతే దీనిని ప్రభుత్వ భూమిగా పరిగణించాల్సి ఉంటుంది. సేత్వార్‌లో ఉన్న అన్ని వివరాలు దాదాపుగా ఖాస్రా పహణీలో ఉంటాయి.

ఖాస్రాపహణీ (1954–55):

ఖాస్రా ఖాతాలో భూమి ఈనాం అయితే దానిని కొనుగోలు చేయాలంటే ఆర్డీవో ఇచ్చిన భూస్వాధీన హక్కు పత్రం తప్పనిసరి.

రక్షణ కేవల్‌దార్ రిజిస్టర్(1951–52):

మనం కొనుగోలు చేసే భూమిలో ఎవరైనా రక్షిత కౌలుదారు ఉన్నట్లు తెలుసుకోవాలంటే రక్షిత కౌలుదారు రిజిస్టర్‌ను, 1951–52ను పరిశీలించాలి.

సీలింగ్ రిజిస్టర్

ఎవరి పేరైనా సీలింగ్ భూమిలో నమోదై ఉంటే, సదరు పట్టాభూమి విస్తీర్ణంలో యజమానికి 60శాతం, కౌలుదారుకు 40శాతం హక్కు ఉంటుంది.

ఆర్ఓఆర్ పహణీ

భూమి ఆర్వోఆర్ ద్వారా మార్పిడి జరిగినట్లయితే ఎవరి నుంచి ఎంత కొనుగోలు చేయాలో తెలుసుకుంటే వివాదాల బారిన పడకుండా ఉంటాము.

ఆర్వోఆర్ అనంతరం పహణీ

ఆర్వోఆర్ అయిన పిదప భూ గరిష్ఠ పరిమితికి మించి ఉన్న మిగులు భూముల వివరాలను సీలింగ్ రిజిస్టర్‌లో పొందుపరుస్తారు. భూమి కొనుగోలు చేసిన సర్వే నంబర్ ఇందులో ఉంటే ఆ సంఖ్యలోని ఎంత విస్తీర్ణం ప్రభుత్వానికి ఇచ్చారో తెలుసుకోవాలి. సీలింగ్ భూమిని నిబంధనల ప్రకారం కొనుగోలు చేయకూడదు.

ప్రస్తుత సంవత్సర పహణీ

ఆర్వోఆర్ పూర్తయిన తర్వాత ప్రస్తుత సంవత్సరం కొత్త పహణీని పరిశీలించాలి. అందులో పట్టాదార్ కాలమ్‌లో పేరు నమోదై ఉందా లేదా తెలుసుకోవాలి. ఆర్వోఆర్‌తో పాటు మిగతా పహణీల్లో ఒక భూమికి సంబంధించి పట్టాదారు, అనుభవదారు రెండూ ఒకే వ్యక్తి ఉండాలి. వేర్వేరు ఉన్నట్లయితే అలా ఎందుకు వచ్చిందో ఆరా తీయాలి.


22(ఎ) రిజిస్టర్

స్టాంప్‌ల రిజిస్ట్రేషన్ చట్టం– 1908లోని 22(ఎ) సెక్షన్ ప్రకారం నిషేధిత జాబితాలో భూములు ఉంటే వాటిని కొనుగోలు చేయకూడదు. ప్రభుత్వ భూములతో పాటు ప్రభుత్వ అవసరాల కోసం సేకరించిన భూములు, పేదలకు కేటాయించిన భూములు ఇందులో పొందు పరుస్తారు.

ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్(ఈసీ):

ఒక సర్వే సంఖ్యలోని భూమికి సంబంధించిన క్రయ విక్రయాలు, పూర్తి వివరాలు ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్(ఈసీ) ద్వారా తెలుసుకోవచ్చు. మీసేవా కేంద్రాల్లో వీటిని పొందవచ్చు. చట్ట ప్రకారం కొనుగోలు చేస్తే ఆయా వివరాలు ఈసీలో నమోదవుతాయి.

అప్రమత్తతతో కొనుగోలు చేయాలి



భూమి కొనుగోలు చేసేటప్పుడు వివరాలు పూర్తిగా తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి. ఖాస్రా పహణీతో పాటు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాకే భూమిని కొనుగోలు చేయాలి. ప్రస్తుతం రెవెన్యూ సర్వే పూర్తయితే భూములకు సంబంధించి గతం కంటే మెరుగైన రికార్డులు అందుబాటులోకి రానున్నాయి. సేత్వార్, ఖాస్రా పహణీతో పాటు అందుబాటులో ఉన్న పాత రికార్డు, ఆన్‌లైన్ పహణీ, సర్వే నంబర్ల రిజిస్టర్, 1బీ రిజిస్టర్ వంటి వాటిని పరిశీలించుకోవాలి. కొనుగోలుదారులు సంబంధిత రెవెన్యూ అధికారుల వద్ద వివరాలు పరిశీలించాకే కొనుగోలు చేస్తే ఇబ్బందులు ఉండవు.

– రవీందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారుల అసోసియేషన్ అధ్యక్షుడు,

ఆత్మ పనితీరు అంతంతమాత్రమే!

- అన్నదాతలకు అవగాహన కల్పించడంలో విఫలం
- ఉత్తమ రైతులకు ప్రోత్సాహం కరువు
- సిబ్బంది నియామకంలోనూ నిర్లక్ష్యం

దుబ్బాక: జిల్లాలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) రైతులకు అవగాహన కార్యక్రమాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నదనే ఆరోపనులున్నాయి. తగిన నిధులను కేటాయించాల్సిన ప్రభుత్వం వాటిని విస్మరించడంతో వీటి వల్ల రైతులకు ఉపయోగం చేకూరడంలేదు. సిద్దిపేట జిల్లాలో ఐదు ఏడీఏ కార్యాలయాలున్నాయి. కానీ వీటి పరిధిలో కేవలం మూడు కమిటీలను మాత్రమే నియమించారు. సీఎం నియోజకవర్గం గజ్వేల్, ములుగు ఏడీఏ పరిధిలో కమిటీల నియామకం చేపట్టలేదు. నియమించిన చోట కూడా ఆత్మకమిటీల పనితీరు అంతంతమాత్రమే. ప్రభుత్వం ఇప్పటి వరకు జిల్లాకు రూ. 30 లక్షల నిధులు విడుదల చేయాల్సి ఉండగా, కేవలం రూ. 8లక్షలు మాత్రమే విడుదల చేసింది. రెండేళ్లుగా నిధులు సక్రమంగాఅందకపోవడంతో సకాలంలో రైతులకు అందించాల్సిన సాంకేతిక పరిజ్ఞానం అందడంలేదు.



ఆత్మ డివిజన్ కార్యాలయం

తూతూ మంత్రంగానే కార్యక్రమాలు

జిల్లాలోని ఐదు ఏడీఏ కార్యాలయాల పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను తూతూ మంత్రంగానే కానిచ్చేశారు. రైతులను వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి కొత్త వంగడాలను, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలి. ఇందుకోసం రైతుల ఎంపిక కూడా రాజకీయ కోణం నుంచే సాగుతున్నదనే విమర్శలు లేకపోలేవు. రైతుల క్షేత్ర పర్యటనల కోసం ఇప్పటివరకు రూ. 2లక్షల 61వేలు వెచ్చించినా సామాన్యరౌతుకు ప్రయోజనం లేదు. మూడు వందల మందిని క్షేత్ర పర్యటనలకు తీసుకెళ్లినట్లుగా అధికారులు తెలుపుతున్నారు.

ఉత్తమ రైతులకు ప్రోత్సాహం కరువు

ఏటా ఉత్తమ రైతులను ఎంపిక చేసి అవార్డులను అందించాలి. కానీ ఇంతవరకు ఎంపిక ప్రక్రియ కూడా చేపట్టలేదు. నూతన పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడిని సాధిస్తున్న రైతులకు ప్రోత్సాహం కూడా అందించడంలేదు. బిందు సేద్యం ద్వారా వరి సాగు చేస్తున్న దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన మోనగారి రమేష్‌ను రాష్ట్ర స్థాయి అధికారులు అభినందించినప్పటికీ, ప్రభుత్వ ప్రోత్సాహం



శూన్యంగానే మిగిలింది. శ్రీవరి ద్వారా నాలుగేండ్లుగా అధిక దిగుబడి సాధిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ కట్కూరి రాంచంద్రాన్ని కనీసం క్షేత్ర పర్యటనలకు తీసుకెళ్లిన దాఖలాలు లేవు. ఇలా అన్ని గ్రామాల్లో అధిక దిగుబడులు సాధించే రైతులకు క్షేత్రస్థాయి పర్యటనలు, ఈనామ్ సదస్సులు, రైతు శిక్షణలు, బ్లాక్‌లెవల్ సమావేశాలు, పామ్‌స్కూల్ అవగాహనలు, రైతు విజ్ఞాన యాత్రలు నిర్వహించలేదు. ఏటా కొంతమంది సన్నకారు రైతులను ఎంపిక చేసి వారికి ఎరువులు, పురుగుల మందులు, సేంద్రియ ఎరువులను అందించాలి. రూ. 1,300 రాయితీ కల్పించాలి. కానీ ఈ రాయితీ కూడా అర్హులకు అందడంలేదు.

సిబ్బంది కొరత

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన సిబ్బంది కొరత జిల్లాను పట్టి పీడిస్తున్నది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సిబ్బందిని నియమించారు. కానీ సిద్దిపేట జిల్లాలో మాత్రం నియమాకానికి గ్రహణం పట్టింది. ఇద్దరు బ్లాక్‌లెవల్ టెక్నికల్ మెనేజర్లు, మరో తొమ్మిది మంది అసిస్టెంట్ టెక్నికల్ మెనేజర్ల నియామకం పెండింగ్‌లో ఉంది. ఇక సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు రావడంలేదు.

దంచినా, రుబ్బినా.. ఎంతోమేలు!

- పిండి రుబ్బితే పరిపూర్ణ వ్యాయామం
- వంటకాల రుచులే వేరు
- గ్రామాల్లో ఇప్పటికీ వాడకం.. అందుకే రోగాలకు దూరం
- పట్టణాలలో శుభ కార్యాలకే పరిమితమైన ఇసుర్రాళ్లు



ఇసురరాయిలో వేసి పప్పును ఇసురుతున్న లక్ష్మి

గుమ్మడిదల: రోలు, రుబ్బురోలు, ఇసుర్రాయి వీటి పేర్లు ఈ తరం పిల్లలకు కొంతమందికే తెలుసు. గతంలో ఇవి ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేవి. ప్రస్తుతం మహిళలు వీటిని ఉపయోగించడం చాలా అరుదు. ఎందుకంటే వీటి బదులుగా మార్కెట్‌లో మిక్సీలు, గ్రైండర్లు లభిస్తున్నాయి. వీటిని ఉపయోగించి శారీరక శ్రమలేకుండా పనిని సులభంగా పూర్తి చేస్తున్నారు. ఒకప్పుడు గారెల పిండిని రుబ్బురోలుతో రుబ్బేవాళ్లు. ఇప్పుడు గ్రైండర్‌లో వేసి స్విచ్ ఆన్ చేస్తున్నారు. దోషల పిండి కోసం రోలును ఉపయోగించేవారు. ఈ ఆధునిక యుగంలో మిక్సీని వాడుతున్నారు. కానీ కొన్ని మారుమూల గ్రామాల్లో మాత్రం రోలు, రుబ్బురోలు, ఇసుర్రాయి నేటికీ వాడుకలో ఉన్నాయి. వీటితో రుబ్బిన పిండితో చేసిన వంటల రుచి గ్రైండర్ పిండితో చేసిన వంటకాల కంటే ఎంతో మెరుగ్గా ఉంటుందంటున్నారు పెద్దలు. గతంలో మహిళలు వంట చేసిన తర్వాత మరుసటి రోజు కోసం రోలు, రుబ్బురోలు, ఇసుర్రాయితో కుస్తీ పట్టి పిండి సిద్ధం చేసేవారు. ఆ రోజుల్లో మహిళలు ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా వ్యాయామం చేసేవారు కాదు. ఎందుకంటే వీటితో గంట పని చేస్తే అదే వ్యాయామం. పూర్వపు రోజుల్లో వడ్లను రోకలితో దంచి బియ్యాన్ని తీసేవారు. అంతేకాదు పసువు, ధనియాల పొడి.. ఒక్కటేమిటి అన్ని పొడులను మహిళలే సమకూర్చుకునేవారు. కానీ ఇప్పుడు ఆధునిక పరికరాలు మహిళల బారాన్ని తగ్గించాయి. దీంతో పాటు అనారోగ్య సమస్యలను తెచ్చిపెట్టాయి. అందుకే పొద్దున లేవగానే వ్యాయామాలు చేస్తూ అనేక పాట్లు పడాల్సి వస్తుంది. పట్టణాల్లో రోలు, ఇసుర్రాళ్లు శుభకార్యాల్లో మాత్రమే దర్శనమిస్తున్నాయి. పాత పనిముట్లను ఉపయోగిస్తే ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం అవసరం లేదని కొందరు వైద్యులు చెబుతున్నారు. వీటిని ఉపయోగిస్తే శరీరంలోని అనవసర కొవ్వులు కరిగి పోయి ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు సూచిస్తున్నారు.



రోలులో వడ్లను దంచుతున్న నవనీత, కలమ్మ



రోలులో మిరప పచ్చడి చేస్తున్న పద్మ

మా అమ్మ చేసే పచ్చడి రుచి అమృతంలా ఉండేదని ఇప్పటి నాన్నలు తన పిల్లలతో చెప్తుంటారు.. కొందరు బామ్మలు వృద్ధాప్యంలోనూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు.. ఎందుకంటే గతంలో అందరు తల్లులు పిండి రుబ్బడానికి రుబ్బురోళ్లను, పిండి దంచడానికి రోలు, రోకలిని వాడే వారు. అందుకే వంటలు ఎంతో రుచిగా ఉండేవి. అంతేకాదు ఏ వ్యాయామం చేయకుండానే మహిళలు ఆరోగ్యంగా ఉండేవారు.



అతుక్కుపోతే అంతే!

పుస్తకాల పురుగులూ.. మీ కళ్లు జర జాగ్రత్త

రెప్పవాల్చకుండా చదివితే అనర్థాలు తప్పవంటున్న నిపుణులు

కంటికి పుస్తకానికి మధ్య అడుగు దూరం తప్పని సరి

అక్కన్నపేట, జనవరి 3: పరీక్షలకు సిద్ధమవుతున్నారా? రెప్ప వాల్చకుండా చదివేస్తున్నారా.. విద్యార్థులు జర భద్రం. విశ్రాంతి లేకుండా అదే పనిగా చదువులో మునిగితే కళ్లకు ప్రమాదమంటున్నారు నేత్ర వైద్య నిపుణులు. ఇందు కోసం పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

పుస్తకాలతో కుస్తీ

పరీక్షల సీజన్ కావడంతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. రాత్రి 12 గంటల దాకా అదే పనిగా చదివేస్తున్నారు. కానీ రెప్ప వాల్చకుండా చదువుతుంటే కంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని నేత్ర వైద్యులు హెచ్చరిస్తున్నారు.



40శాతం మందికి సమస్యలు

చాలా మంది విద్యార్థులు చదువుకునేటప్పుడు ఎలాంటి జగ్రత్తలు తీసుకోవడంలేదు. ఫలితంగా చిన్న వయస్సులోనే కంటి సమస్యలు, తలనొప్పి బారిన పడుతున్నారు. దాదాపు 40శాతం మంది కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది. తమ వద్దకు వచ్చే ప్రతి పది మంది పిల్లల్లో నలుగురికి పైగా కంటి సమస్యలున్న వారేనని నేత్ర వైద్యులు పేర్కొంటున్నారు. చాలా మంది విద్యార్థులు కంటికి విశ్రాంతి ఇవ్వడం లేదని, దీనివల్ల పలు సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదముందని వారు హెచ్చరిస్తున్నారు.

అచ్చు సక్రమంగా ఉందా?

పాఠ్యపుస్తకాల్లో అక్షరాలు సక్రమంగా ముద్రించికపోతే కళ్లపై ఒత్తిడి పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. శరీరంలో తగినంత రక్తం లేక పోయినా నేత్రాలపైనే ప్రభావం చూపుతుందంటున్నారు. ప్రతి విద్యార్థి చదివేటప్పుడు 30 నిమిషాలకోమారు విశ్రాంతి తీసుకోవడం వల్ల కంటి సమస్యల నుంచి భయట పడొచ్చని సూచిస్తున్నారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా 8 గంటలు నిద్ర పోవాలని లేకపోతే కంటి సమస్యలు తప్పవంటున్నారు. అంతే కాకుండా ఏడాదికి ఒక్కసారి పిల్లల నేత్రాలను తప్పనిసరిగా పరీక్షించుకోవాలని సూచిస్తున్నారు. పౌషకాహర లోపం వల్ల కూడా దృష్టి మందగిస్తుందని స్పష్టం చేస్తున్నారు.



జాగ్రత్తలు తప్పనిసరి

- కంటికి, పుస్తకానికి మధ్య కనీసం అడుగు దూరం ఉండాలి.
- వెలుతురు సరిగ్గా లేని గదుల్లో చదవొద్దు.
- ప్రతి నిమిషానికి 12 నుంచి 15 సార్లు కంటి రెప్పలు కొడుతుండాలి.
- పుస్తకంపై నీడ పడకుండా జాగ్రత్త తీసుకోవాలి
- కళ్లపై కాకుండా పుస్తకం పైనే వెలుతురు ఉండేలా చూసుకోవాలి.
- సరైన క్రమంలో కూర్చుని మాత్రమే చదవవాలి.
- పడుకుని గాని, అటు, ఇటు తిరుగుతూ గాని చదివితే సమస్యలు తప్పవు
- కంప్యూటర్‌లో చదివే వారు చాలా జాగ్రత్త ఉండాలి. స్ర్కీన్ బ్రైట్‌నెస్ తక్కువగా పెట్టుకోవాలి. స్ర్కీన్ కళ్లకు సుమారు అడుగు దూరంలో ఉండాలి.
- కంటి అద్దాలు తీసి చదవొద్దు.
- పండ్లు, పాలు, ఆకు కూరల్లాంటి పౌష్టికాహారం తీసుకోవాలి.
- నిరంతరం చదవకుండా అప్పుడప్పుడూ కాస్త విశ్రాంతి తీసుకోవాలి.
- ప్రతి ఒక్కరికీ 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం.

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)
2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)
3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్
4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)
5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)
7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బానీ(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)
8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే
9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మదురై(తమిళనాడు)
10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)
11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)
12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)
13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్
14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్
15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా
16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%
17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)
18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి
19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్
20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39
21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)
22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం
23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే
24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి
25. **జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా
26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ
27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54
28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ
29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది
30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123
31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**



ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు
32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం టుబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5
34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా
35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు
36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక
37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి వర్జాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా
38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాచ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

నోటిఫికేషన్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ వీఎస్ఆర్‌పీ-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపీజీఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో: 01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited in humans and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.




A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.

The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or) With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3. बगुला



రంగులు వేయండి





పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్ లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ : నిచ్చెన

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR Inorbit Mall 10.40,5.25,8.10,10.50
PVR RK Complex బంజారాహిల్స్ - 1.50,10.50
PVR Central Mall పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR Forum Mall 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20
Cinemas Ameerpet 11.15,8.00,10.40
Cinemas Shameerpet శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis Kukatpally ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis Attapur 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
ఎ/సి - 10.45,4.15,11.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
ASIAN Cinepride 11.30,2.45,6.30,9.45
ASIAN Multiplex - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN Radhika కాప్రా - 1.50,4.45,7.45
ASIAN Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK Multiplex 11.00,1.45,7.45,10.00
ASIAN Shah Shahenshah చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN Cinepride లక్ష్మీకళ - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30
ASIAN Multiplex కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN 10.30,4.40,7.30,10.30
ASIAN Radhika కాప్రా - 10.35,4.35,10.30
ASIAN Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN Shah Shahenshah చింతల్ - 11.30,6.30
PVR Inorbit Mall 11.00,4.30,11.00
PVR RK Complex బంజారాహిల్స్ 11.00,7.25
PVR Central Mall 11.30,5.15,11.00
PVR Forum Mall 1000,1.15,4.30,7.45,11.00
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX 11.00,2.30,6.00,9.30
INOX 10.00,3.10,10.10,
Cinemas Ameerpet అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemas Shameerpet శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis Kukatpally కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis Attapur 10.30,1.20,7.30,10.45
TIVOLI - 11.00,4.45,7.40,10.20
Cine Planet 10.35,1.20,7.35,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
BVK Multiplex ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

రేపటి నుండి
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్సీపురం
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
ప్రతాప్ 70 - లంగర్‌హౌజ్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట
BR హైటెక్ 70 - మాదాపూర్

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE


పాఠశాలలో సంక్రాతి ముగ్గువేస్తున్న చిన్నారులు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

హుస్నాబాద్, జనవరి 3: హుస్నాబాద్‌లోని శ్రీసిద్దార్థ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు బోగి పండ్లు పోశారు. సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మంగ, పాఠశాల కరస్పాండెంట్ రాధా సురేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నర్సింరెడ్డి తదితరులున్నారు


చిన్నారులపై బోగి పండ్లు పోస్తున్న ఎంపీపీ భూక్య మంగ

ఆందోళనలో పాడి రైతులు

» షెడ్ల నిర్మాణాలు పూర్తయినా అందని బిల్లులు

» పట్టించుకోని అధికారులు

మద్దూరు, జనవరి3: పాడి పశువుల ఆరోగ్య సంరక్షణకు ఉపాధిహామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న షెడ్ల నిర్మాణాలు వరంగా మారినా.. ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల్లో విఫలమవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పాడి పరిశ్రమ ద్వారా చిన్న, సన్నకారు రైతులు జీవనోపాధి పొందుతున్నారు. రైతులు అరకొర సౌకర్యాల మధ్య ఆర్థిక స్థోమత లేక చెట్ల కింద ఏర్పాటు చేసుకున్న చిన్నచిన్న కోట్టాలు వర్షాకాలంతో పాటు చలికాలంలో పశువులకు ఎలాంటి రక్షణ కల్పించ లేకపోతున్నాయి. దీంతో పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. మద్దూరు మండల కేంద్రంతో పాటు బైరాన్‌పల్లిలో పశువైద్యశాలలుండగా, లద్నూరు, సలాఖ్‌పూర్ గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలున్నాయి. సిబ్బంది కొరతతో వైద్యసేవలు అందకుండా పోతుండడంతో రైతులు మండిపడుతున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు పశువుల షెడ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ.51 వేలు అందిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పశువుల షెడ్ల మంజూరుకు కనీసం 4 నుంచి 6 పశువులు ఉండాలని నిబంధన విధించారు. దీంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకునేందుకు గ్రామపంచాయతీ తీర్మానాలతో పాటు పశువైద్యాధికారి నుంచి ధ్రువీకరణ పత్రాలతో ఉపాధిహామీ అధికారులకు రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కాగా మండలంలోని 20 గ్రామాల నుంచి సుమారు 500 మంది రైతులు ధరఖాస్తు చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లే గుత్తేదారులుగా మారి పూర్తి బాధ్యతతో నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు సొంత ఖర్చులతో పశువుల షెడ్లు నిర్మిస్తుండగా, మరికొన్ని గ్రామాల్లో రైతులే సొంత ఖర్చులతో నిర్మాణాలు చేపట్టారు. బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో అప్పుల పాలవుతున్నామంటూ వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే బిల్లుల చెలింపులు చేపట్టేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరుతున్నారు.



రైతులు తమ సొంత డబ్బుతో నిర్మించుకున్న పశువుల షెడ్డు

బిల్లుల చెల్లించడంలేదు



అధికారుల ఆదేశాల మేరకు సొంత ఖర్చులతో నిర్మాణాలు పూర్తి చేస్తున్నా బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో ఇబ్బందులు పడుతాన్నాం. 30 షెడ్ల నిర్మాణాలకు 18 పూర్తయ్యాయి. సుమారు రూ. 8 లక్షలు బిల్లులు రావల్సి ఉంది. నిర్మాణాలు పూర్తయినా అధికారులు బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు బిల్లులు త్వరగా మంజూరయ్యేలా చూసి ఇబ్బందులు తొలగించాలి.

– కామిడి ప్రదీప్‌రెడ్డి (సలాఖ్‌పూర్)

రూ. 50 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి



రైతులు ధరఖాస్తు చేసుకున్న 424 షెడ్ల నిర్మాణాలకు ఎస్టిమేట్ వేసి పంపించాం. రైతులు సుమారు 70 షెడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. బిల్లులు విడుదల కావల్సి ఉంది. సుమారు మండలంలో రూ.50 లక్షలపైనే బిల్లులు పేరుకుపోయాయి.

–గణేష్, ఈజీఎస్ ఇసీ మద్దూరు

దాతల ఔదార్యమే..

మల్లన్న భక్తులకు నీడ!

» ఓ భక్తుడి విరాళంతో రేకులతో పైకప్పు ఏర్పాటు

» మరో భక్తుడి సహకారంతో గదుల విచారణ కార్యాలయం ఆవరణలో రేకులతో పైకప్పు



గదుల విచారణ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రేకులపైకప్పు

చేర్యాల, జనవరి 3: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ సందర్శనార్థం వచ్చే భక్తుల ఇక్కట్ల నివారణకు ఆలయాధికారులు చర్యలు తీసుకోపోవడంతో భక్తులు ఉసూరుమంటున్నారు. ఏటా ఉత్సవాల సమయంలో చలువ పందిళ్ల పేరిట వేలాది రూపాయలు వృథా చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేవు. ఆలయ పరిసరాల్లోని క్యూలైన్‌లతో పాటు పట్నాలు వేయడానికి గంగరేగుచెట్టు ప్రాంగణంలో భక్తులు వేచి చూస్తుంటారు. ఒక్కో పట్నానికి సుమారు 20–30నిమిషాలపాటు చెట్టు ఆవరణలో నేలపై కూరవాల్సి ఉంటుంది. దర్శనానంతరం భక్తులు ప్రసాదాలు తీసుకునే సమయంలో వేచిచూస్తుంటారు. ఆయా ప్రాంగణాల్లో రేకులషెడ నిర్మించాల్సి ఉన్నప్పటికీ యేళ్ల తరబడి జాప్యం వహిస్తుండడంతో పలువురు దాతలు ఔదార్యంతో ముందుకొచ్చి సహకారం అందించారు. రాజగోపుర ఆవరణలోని క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల ఆవరణలో గంటల తరబడి నిలబడి ఎండ, వర్షానికి వేసారిపోతున్న భక్తులకు శాశ్వతంగా ఊరట కలగనుంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతి ఆదివారం వేలాదిగా భక్తులు తరలి వస్తుండడంతో స్వామివారి దర్శనం కోసం ఎల్లమ్మ ఆలయ స్వాగతతోరణం దాటి చెక్‌పోస్ట్ వరకు క్యూలైన్లలో గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. ఈక్రమంలో హైదరాబాదుకు చెందిన మహేశ్‌యాదవ్ రూ.6లక్షల వ్యయంతో రాజగోపురం, గంగరేగుచెట్టు, ప్రసాద విక్రయశాల ప్రాంగణాల్లో రేకులతో పైకప్పు నిర్మించారు. తాజాగా వరంగల్‌కు చెందిన కాంతారావు రూ.3..30లక్షలతో షెడ్డు ఏర్పాటు చేయించారు. దీంతో వాహనపూజతో పాటు ఆలయ పరిసరాల్లో నిలుచునే భక్తులు ఉపశమనం పొందుతున్నారు. గతంలో ఐనాపూర్‌కు చెందిన మేరుగు శ్రీనివాస్ రాజగోపుర ప్రాంగణంలో, హైదరాబాదుకు చెందిన మరో ఇరువురు దాతలు ప్రసాద విక్రయశాల, బుకింగ్ కార్యాలయాల ఆవరణలో రేకులపై కప్పులు ఏర్పాటు చేయించారు. తోటి భక్తుల ఇక్కట్లు గుర్తించిన దాతల ఔదార్యాన్ని చూసైనా ఆలయాధికారులు ఇతర ప్రదేశాల్లోనూ శాశ్వత ప్రాతిపదికన నీడ కోసం ఏర్పాట్లు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

మెదక్ ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మానిక్కరాజ్‌కన్నన్



మెదక్ రూరల్, జనవరి 3: మెదక్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా మానిక్కరాజ్‌కన్నన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన కలెక్టర్ భారతీ హోళికేరి బదిలీపై వెళ్లారు. సంగారెడ్డి కలెక్టర్‌గా కొనసాగుతున్న మానిక్కరాజ్ కన్నన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో మెదక్ డీఆర్వో రాములు సంగారెడ్డి వెళ్లి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అక్కడి నుంచే జిల్లా బాధ్యతలను పర్యవేక్షించనున్నారు.

బీమాలో రాష్ట్రంలోనే ఉమ్మడి జిల్లా నెం.1

- జిల్లాలో 4,720 పశువులకు బీమా
- పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ లక్ష్మారెడ్డి

మెదక్ అర్బన్, జనవరి 3: పాడి పశువుల బీమా జిల్లాలో 4,720 పశువులకు చేయించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచామని పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం పశు గణాభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా పాడి రైతులందరూ పశువులకు బీమా చేయించాలని సూచించారు. గోపాలమిత్రల సేవలను వినియోగించుకొని, ఉత్తమ పాడి పశువులైన ఒంగోలు, సాహివాల్, గిర్, దియోని, ముర్రా, జాతి పశువులను పెంపొందించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ అందించే వివిధ పథకాలైన గొర్రెల పంపిణీ, ఇంటికో పాడిపశువును అందించి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందించడం అద్భుతమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాంజీ, వెంకటస్వామి, బక్కయ్య, కార్యవర్గ సభ్యులు నర్సింహరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాండరి యాదవ్, రాజు, వెంకవేశం, నగేశ్, తిరుపతి, లావణ్య, శేకమ్మ, వనసీత, లలిత సూపర్‌వైజర్లు గట్టయ్య, సత్యనారాయణ, షాదుల్లా, శ్రీనివాస్ రెడ్డి, అర్జునయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తండాలన్నీ పెద్దాయన పేరునే !

- 21 పంచాయతీలకు 25 తండాలు
- 23 తండాలకు పెద్దాయన పేర్లే
- తరాలు మారుతున్నా...

చిరస్థాయిగా నిలుస్తున్న పెద్దల పేర్లు

కంగ్టి , జనవరి 4: సాధారణంగా గ్రామాలకు గాని, పట్టణాలకు గాని వాటికి ఉన్న చరిత్ర, ఆనవాళ్లు బట్టి విభిన్న పేర్లతో ఏర్పడ్డాయి. ఒక్కో గ్రామానికి ఆ ప్రాంతాన్ని బట్టి ఒక్కో విశిష్టత ఉంటుంది. కాని జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో, కర్ణాటక, మహారాష్ట్రలకు అత్యంత చేరువలో ఉన్న కంగ్టి మండలంలోని గిరిజన తండాలన్నిటికీ ఓ ప్రత్యేకత ఉందని చెప్పవచ్చు. మండలంలో 21 గ్రామ పంచాయతీలకుగాను కేవలం 5 మధిర గ్రామాలు మాత్రమే ఉండగా 25 గిరిజన తండాలుండడం విశేషం. నాలుగు పంచాయతీలకు మినహా మిగతా అన్ని పంచాయతీల పరిధిలో ఒకటి నుంచి రెండు గిరిజన తండాలున్నాయి. కాగా ఈ తండాలన్నటికీ ఆయా తండాలకు చెందిన నాయక్ (పెద్దాయన)ల పేర్లతోనే నామకరణాలుండడం మరో విశేషం. జిల్లా బంది ఏర్పాటు కాకముందు జీవనొపాధి కోసం సంచార జీవనం జరిపిన గిరిజనులు, ఆ తర్వాత ఎవరికి అనువుగా ఉన్నచోట వారు ఒక్కో కుటుంబం చొప్పున సాగుకు అనువుగా లేని ప్రాంతాల్లో స్థిరపడ్డారు. అప్పట్లో వీరి వద్ద పశువులు అధికంగా ఉండడం చేత పశుపోషణకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాలకు, జనావాసాలకు దూరంగా స్థిరపడ్డారు. ఆయా ప్రాంతాల్లో ముందుగా స్థిరపడి నివాసం ఏర్పరుచుకున్న కుటుంబ యజమాని పేరుతోనే తండాలకు నామకరణం చేసుకున్నారు. నేటికి అక్కడక్కడ కొత్తగా ఏర్పాటవుతున్న తండాలకు కూడా ఇదే తరహాలో పేర్లు పెడుతుండడం కనిపిస్తోంది.



రాజారాం తండా

ప్రస్తుతం మండలంలో ఉన్న 25 గిరిజన తండాల్లో తడ్కల్ పంచాయతీ పరిధిలోని ఎడ్లరేగడి తండా, చౌకన్‌పల్లి పరిధిలోని జీర్గి తండాలకు మినహాయించి మిగతా 23 తండాలకు మనుషుల పేర్లే ఉండడం విశేషం. కంగ్టి పరిధిలో ముకుంద్‌నాయక్ తండా, వాచూనాయక్ తండా, దెగుల్‌వాడిలో దేవ్యానాయక్ తండా, చౌకన్‌పల్లిలో రాంసింగ్ తండా, మిట్టు నాయక్ తండా, బోర్గిలో సర్దార్ తండా, భీంరాలో పర్తునాయరుుయక్ తండా, నాగూర్‌లో పోమ్యానాయక్ తండా, తుర్కవడగాం తో చింతామని తండా, రాజారాం తండా, సాధునాయక్ తండా, ఎన్కెమూరిలో బోజ్యానాయక్ తండా, తుకారం తండా, సిద్దంగిర్గాలో సాధు శంకర్ తండా, తుకారం తండా, చుక్కల్ తీర్థో తుకారం తండా, గాజుల్‌పాడ్‌లో వంజూనాయక్ తండా, టోపానాయక్, కుబానాయక్ తండాలు, జమ్గిలో సాదునాయక్ , పొట్‌పల్లిలో దుగానాయక్, బాబుల్‌గాంలో హట్యానాయక్ తండాలు ఉన్నాయి. వీటన్నిటికి తండాలకు చెందిన పెద్ద వారి పేర్లే ఉండడం విశేషం కాగా మండలంలో ఉన్న తండాల్లో ఒకటి రెండింటికి మినహాయించి అన్నింట్లోనూ వారు ఆరాధించే భవానీ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరాలు శోభాయమానంగా దర్శనమిస్తుంటాయి. వాడు ఒక్కో కుటుంబంతో వెలసిన తండాలే నేడు వందల సంఖ్య వరకు చేరుకున్నాయి. తరాలు మారుతున్నా... తండాలకు నామకరణం ఉన్న నాయక్‌ల పేర్లు మాత్రం చిరస్థాయిగా నిలుస్తున్నాయి.



రాజారాం తండాలో నిత్య పూజలు జరిగే భవాని, సేవాలాల్ మందిరం


భవానీ మాతను ఆరాధిస్తాం



గిరిజన తండాలో భవానీ మాతను ఆరాధ్యదైవంగా కొలుస్తాం. సేవాలాల్ మహారాజ్‌ను ఆరాధిస్తాం. ప్రతి తండాలోనూ భవానీ సేవాలాల్ మహారాజ్‌ల మందిరాలు ఉండడమే ఇందుకు నిదర్శనం.

– రాంనాయక్, రాజారాం తండా

తాత ముత్తాల పేర్లతోనే తండాలున్నాయి



మా తాత ముత్తాతల పేర్లతోనే తండా ఏర్పాటైంది. మధురా రాజారాం పేరిట మా తండాను రాజారాం తండా అని పిలుస్తున్నారు. తండా ఏర్పాటైనప్పటి నుంచి మాది ఎనిమిదవ తరం.

– దేవ్లానాయక్, రాజారాం తండా

పశు సంపద ఎక్కువగా ఉండేది



సంచార జీవనం సాగించే మాకు అప్పట్లో పశుసంపద ఉండేది. జిల్లా బంది అయ్యక ఈ ప్రాంతంలో ఎవరికి ఎక్కడ వీలైతే అక్కడ పశుపోషణకు అనువుగా ఉన్న చోట స్థిరపడ్డారు. కాలక్రమేణా కుటుంబాలు పెద్దవై విడిపోవడంతో తండాలుగా చెలామని అవుతున్నాయి.

– నారాయణ రాథోడ్ , రాజారాం తండా

నిర్లక్ష్యపు కోత... ఆరోగ్యానికి వాత

- విచ్చలవిడిగా వెలసిన మాంసం విక్రయ దుకాణాలు
- నేలపైన వధించి శుద్ధీకరణ
- ప్రజల జీవితాలతో వ్యాపారుల చెలగాటం
- జంతువధపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- పట్టించుకోని సంబంధిత అధికారులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 3 : మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తినే ఆహారమే ప్రధానం. శాఖాహారంలో తీసుకునే జాగ్రత్తలతో పాటు మాంసాహారంలోనూ అంతకంటే ఎక్కువ జాగ్రత్తలు తీసుకోకపోతే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. సంగారెడ్డి పట్టణంలో వారానికోసారి మాంసాహారంలో తీసుకునే వారి సంఖ్య జనాభాలో సగం కంటే ఎక్కువగా ఉన్నారు. కానీ మున్సిపాలిటీ పరిధిలో నాణ్యతతో పాటు జంతువధపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడి రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ, నేలపైనే మేకలు, గొర్రెలు, కోళ్లను వధించి మాంసం విక్రయిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఏ జంతువును నేలపైన కోయరాదు. కోసిన తర్వాత నేలపై ఉంచరాదు. అలా చేయడం వల్ల మాంసంలో బ్యాక్టీరియా చేరుతుంది. అలాంటి మాంసాన్ని తినడం వల్ల విరేచనాలు, ఇతర రుగ్మతలు కలిగి మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

సంగారెడ్డిలో పరిస్థితి ఇలా

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో సుమారు పదుల సంఖ్యలో మాంసం దుకాణాలు విచ్చలవిడిగా వెలిశాయి. ముఖ్యంగా మాంసం వ్యాపారులు ప్రతి ఆదివారం వధించే గొర్రెలు, మేకలు, కోళ్లను ముందు రోజు పశు వైద్యుడి వద్దకు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించి, కోయవచ్చని ధృవీకరించిన తర్వాతనే వధించాలి. వధించిన మాంసం నాణ్యతను పరీక్షించి ముద్ర వేయాల్సి ఉంటుంది. అలా వైద్యుడు ముద్ర వేసిన మాంసాన్ని మాత్రమే భుజించాలి. కానీ సంగారెడ్డి జిల్లాతోపాటు మున్సిపాలిటీల్లో ఈ నిబంధనలు అమలు కావడం లేదు. సంగారెడ్డి పట్టణంలోని పలు మాంసం దుకాణాల్లో మేక, గొర్రె, కోడి జంతువులను ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ రోడ్లపైనే నేలమీద వధించి వాటి మాంసాన్ని గంటల కొద్ది అపరిశుభ్రత మధ్య నిల్వ చేసి విక్రయిస్తున్నారు. అపరిశుభ్రత వాతావరణంలో జంతువులను వధించడంపై ఇన్‌ఫెక్షన్లు సోకే ప్రమాదముంది. ఈ విధమైన చర్యలకు మాంసం దుకాణ వ్యాపారులు పాల్పడుతూ ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల మాంసం కొనేందుకు వెళ్లిన్న ఓ వ్యక్తి వ్యాపారిని ఇదేంటి ? ఇలా ఇష్టానుసారంగా వధించి అపరిశుభ్రంగా ఉన్న మాంసాన్ని విక్రయిస్తున్నారని ప్రశ్నించగా, ఇలాగే విక్రయిస్తాం సార్. కొంటే కొనండి లేకపోతే వెళ్లండి అంటూ సమాధానమిస్తున్నారని ఆ వ్యక్తి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. గట్టిగా వ్యాపారిని ప్రశ్నిస్తే ఏం చేసుకుంటావో చేసుకో ? ఎవరు ఏం చేయలేరంటూ ఆ వ్యాపారి సమాధానం ఇస్తున్నారని ఆ వ్యక్తి చెప్పారు.

సంగారెడ్డి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్లు ఉన్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఏది ఏమైనప్పటికీ సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ కొరవడి ఈ విధంగా ఇష్టానుసారంగా వధించి విక్రయించడమే కాకుండా కస్టమర్లపై దురుసుగా మాట్లాడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



సంగారెడ్డిలోని ఐటీఐ సమీపంలోని ఓ మాంసం దుకాణంలో అపరిశుభ్రమైన మాంసం విక్రయిస్తున్న దృశ్యం

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా నాచగిరి క్షేత్రంలో

ముగిసిన అధ్యయనోత్సవాలు

వైభవంగా లక్ష్మీనృసింహస్వామికి అభిషేకాలు, విశేష పూజలు

వర్గల్, జనవరి 3: వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు బుధవారం ముగిశాయి. ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి, ఆళ్వారులకు విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ద్రావిడ ప్రబంధ పారాయణం చేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యమైంది. ఆలయ కమిటీ భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసింది.




ఆళ్వార్లకు అభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు, ద్రావిడ ప్రబంధ పారాయణం చేస్తున్న వేదపండితులు